# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జూన్ 18, 2025 | సంపుటి - 20 | సంచిక 157 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## హుటాహుటిన స్వదేశంకు ట్రంప్

**జీ7 సదస్సును వీడిన అమెరికా అధ్యక్షుడు**

**పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత**



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వేదేశంకు బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసు కొన్నాయి. ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. 2లో



## 1,551.89 కోట్ల రూపాయల విడుదల

**మూడెకరాల వరకు రైతుభరోసా జమ**

ఖమ్మం : తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మిగతా 2లో

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

**పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు**



జయశంకర్ భూపాలపల్లి : రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. మిగతా 2లో

### కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు

### డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం

### భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం

### సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు

భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.



2లో

## పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

**తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష**

**కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన**



హైదరాబాద్ : పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ది లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. మిగతా 2లో

## సెల్ ఫోన్, ల్యాప్‌టాప్ అందించండి

**ఫార్ములా కేసులో కెటిఆర్‌కు ఎసిబి ఆదేశం**



హైదరాబాద్ : ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఎసిబి దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి కెటిఆర్ సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ లను స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. ఫార్ములా ఈ కేసులో ఎసిబి విచారణకు కెటిఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు వేసిన పలు ప్రశ్నలకు కెటిఆర్ సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఆయన వాగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ విచారణ అనంతరం కెటిఆర్ వాడిన సెల్‌ఫోన్, మ్యాక్‌బుక్, ట్యాబ్‌లో కీలక సమాచారం ఉందని ఎసిబి అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఎలక్ట్రానిక్ పరికరాల నుంచే కెటిఆర్, అధికారులకు ఆదేశాలు ఇచ్చారని అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది. 2లో

## జూబ్లీహిల్స్‌కు ఇప్పుడే ఉపఎన్నిక ఉండకపోవచ్చు

**సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఇప్పట్లో నోటిఫికేషన్ ఉండకపోవచ్చని, రెండు, మూడు రాష్ట్రాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పటికే వచ్చిందని సీఈఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు. 2లో

## ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

- ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు
- ఇది ప్రాజస్వామ్య సూత్రాలకు విరుద్ధం
- మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి
- ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు



2

హైదరాబాద్ : ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

**నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం**

- ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి
- గౌరవ అతిథులుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్ : గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుస రించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని మిగతా 2లో

## వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్

**బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి**

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి
- జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్




హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబెట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

- ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్
- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్, రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. 2లో



## సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటు

**సమీక్షించిన సిఎం చంద్రబాబు**

అమరావతి : సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం యోచన చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సర్క్యులర్ ఎకానమీపై రాష్ట్ర సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

**సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్**

**ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు : మంత్రి నిమ్మల రామానాయుడు**

మిగతాది 2లో



## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం



**అంతవరకు విశ్రమించేది లేదు**

**రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత**

మెదక్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మిగతా 2లో

# 1,551.89కోట్ల రూపాయల విడుదల

10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

## హుటాహుటిన స్వదేశంకు ట్రంప్

ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ–57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి–2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన్న ÷టైర్‌జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి' అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు, ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. 'నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలు భూగర్భం లో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ–57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతం శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాలు చేసి నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

## పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.

## సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అందించండి

ఈ క్రమంలో కెటిఆర్ సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ లను పరిశీలించేందుకు ఎసిబి నిర్ణయించింది. కెటిఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా డాక్యుమెంట్లను రెడీ చేస్తున్న ఎసిబి అధికారులు.. రేపటిలోగా సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అప్పగించాలని కెటిఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో న్యాయ సలహా ప్రకారం నడుచుకుంటానని కెటిఆర్ పేర్కొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్‌కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

## వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్

ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్కులను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు.ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు.హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ద సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు..

## జూబ్లీహిల్స్‌కు ఇప్పుడే ఉపఎన్నిక ఉండకపోవచ్చు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పుడే ఉండకపోవచ్చని తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు అసెంబ్లీ తమకు గెజిట్ పంపించిందని గుర్తుచేశారు. ఆ గెజిట్ తాము యథాతథంగా కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామని అన్నారు. జూబ్లీహిల్స్‌లో డిసెంబర్ వరకు కొత్త ఎమ్మెల్యే ఎన్నిక జరగాలని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చాలా సంస్కరణలను తీసుకువస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్స్, ఈఆర్ఓలతో ఇంటరాక్ట్ కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. వీరికి ట్రెనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. పోలింగ్ స్టేషన్‌లలో మినిమం ఓటర్ల సంఖ్యను 1200కు కుదించిందని గుర్తుచేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆంక్షలను 200 మీటర్ల నుంచి కిలో మీటర్ వరకు పెంచిందని వెల్లడించారు సీఈఓ సుదర్శన్ రెడ్డి. పోలింగ్ కేంద్రానికి కిలోమీటర్ వరకు పార్టీలు ప్రచారం చేయడానికి వీలు లేదని సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్నారు. పోలింగ్ సెంటర్స్ వద్ద ఇక నుంచి మొబైల్ ఫోన్స్ కోసం డిపాజిట్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈనెల(జూన్) 26, 27 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ఃఒం, ఃఒక్షలకు ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ట్రెనింగ్ ఇస్తోందని చెప్పారు. నేషనల్ లెవెల్ లీగల్ కాన్ఫరెన్స్ కోసం ముగ్గురు న్యాయవాదులకు శిక్షణ ఇస్తోందని అన్నారు. రూరల్‌లో 87శాతం, అర్బన్‌లో 67శాతం ఓటర్, ఆధార్ కార్డ్ లింక్ జరిగిందని సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి– బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి–బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

అమరావతి : గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ది కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒక నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం. ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళ్లుగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయలు కోసం బనకచర్లపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీకి ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చామని చెప్పారు. ఆమోదం లేకుండా డీపీఆర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని, ప్రాథమిక నివేదిక ఆమోదం తెలిపాక డీపీఆర్ ఇస్తామని మంత్రి తెలిపారు. పోలవరం, బనకచర్ల అనుమతులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని మరోసారి స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీ అని విమర్శలు చేస్తున్నారని, వరద జలాలు ఉపయోగించు కోవడం తమ హక్కు అని, దిగువ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలు... నీటి అవసరాలు తీరాక మాత్రమే వరద జలాలు ఉపయోగిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేదని, ప్రతి ఏడాది 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. ఒక ఏడాది 7 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయిందన్నారు. ఇంకా వర్షాకాలం పూర్తిగా రాకుండానే సముద్రంలోకి నీరు వృథాగా పోతోందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులకు సరైన అనుమతి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తయిన ప్రాజెక్టులకే అనుమతి లేదని, ఇంకా ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతిపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టును ఆపాలన్న దురుద్దేశం తమకు లేదని... సీఎం చంద్రబాబుకు అసలే లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. సీతారాం సాగర్ లిఫ్ట్‌కు కూడా మొన్ననే అనుమతి వచ్చిందని, కానీ 75 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. దేవాదుల ఎత్తి పోతల పథకంతో పాటు చాలా ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారని, బీమా ఎత్తిపోతల పథకానికి కూడా సహకారం అందించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎస్సార్ఎస్పీతో పాటు అనేక ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణా ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోవాలని కాదని అన్నారు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సీఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

## సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటు

ఈ సందర్భంగా అధికారులకు సర్క్యులర్ ఎకానమీ పార్కులపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై సమీక్షలో చర్చించారు. అయితే 'మెటీరియల్ రీసైక్లింగ్‌కి అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 11 రంగాలపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల నుంచి సర్క్యులర్ ఎకానమీ సృష్టించేలా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. వీటికి అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది.

# తెలంగాణలో తప్పులు తడకగా కులగణన

**గొప్ప ఘనకార్యం చేసామని చాటింపు**

**ప్రభుత్వంపై మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్**



హైదరాబాద్,జూన్ 17 : తెలంగాణలో కులగణన తప్పుల తడకగా సాగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.. సర్వే చేసే వారు మా ఇంటికే రాలేదు. బీసీల జనాభా ఎలా తగ్గింది? బీసీల్లో మైనార్టీలను చేర్చడాన్ని భాజపా వ్యతిరేకించిందన్నారు. దీనిని గోరంతలు కొండంతలు చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ప్రభుత్వంలోకి వచ్చింది. కాంగ్రెస్‌లో జరిగిన అభివృద్ధి కన్నా రెండింతల అభివృద్ధి మోదీ 11 ఏళ్ల పాలనలో జరిగిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భాజపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 40 ఏళ్ల కల.. పసుపు బోర్డు నిజామాబాద్‌కు వచ్చిందని, జనగణనతోపాటు కులగణన చేపట్టాలని మోదీ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. 'ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. ప్రభుత్వ పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావట్లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూర్యనారాయణ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం అందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి..ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కొందరికి ఇళ్లు కేటాయించిందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ విమర్శించారు. 'తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో 2,700 ఇళ్లు కట్టారు. ఆ ఇళ్లను స్థానికులకు కాకుండా దాదాపు 2,500 ఇళ్లను హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఒకే మతానికి చెందిన వారికి ఇచ్చారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా హైకోర్టులో కేసు వేస్తే.. న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఇళ్ల కేటాయింపు ఇల్లీగల్ అని పేర్కొంది. ఈ తీర్పు అన్ని ప్రాంతాల్లో కేటాయించిన వారికి వర్తిస్తుంది. స్థానికులకే ఇళ్లు కేటాయించాలని వీరేందర్‌రెడ్డి అన్నారు.

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

**ఇరాన్ టాప్ కమాండర్ అలీ షాద్మానీ హతం**

టెహ్రాన్,జూన్ 17 : ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పరిస్థితులు మరింత ఉధృతంగా మారాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచి ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. తాజా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి అత్యంత సన్నిహితుడు.. ఇరాన్ టాప్ కమాండర్ అలీ షాద్మానీ ప్రాణాలు వదిలారు. షాద్మానీ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ , ఇరానియన్ సాయుధ దళాలు రెండింటికీ నాయకత్వం వహించాడని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడిలో షాద్మానీ చనిపోయినట్లుగా ఐడీఎఫ్ తెలిపింది. ఇతడు ఖమేనీకి అత్యంత సన్నిహితుడిగా పేర్కొంది. ఇక షాద్మానీ మరణవార్తపై ఇంకా ఇరాన్ స్పందించలేదు. దీనిపై మరింత సమాచారం అందాల్సి ఉంది. తాజా పరిణామాలు ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తలు పుట్టిస్తున్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇక కెనడాలో జీ 7 సదస్సులో ఉన్న ట్రంప్ హుటాహుటిన అమెరికాకు వెళ్లిపోయారు. తక్షణమే భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో ఏదో జరగబోతుందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇక జీ 7 దేశాలు.. ఇరు పక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించాలని విజ్ఞప్తి చేశాయి.

## విమాన ప్రమాదంతో విద్యార్థుల ఉక్కిరిబిక్కిరి

**మూడో అంతస్థు నుంచి దూకిన వీడయో వైరల్**

అహ్మదాబాద్,జూన్ 17 : జూన్ 12వ తేదీన అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ఒక వ్యక్తి మినహా ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న అందరూ ప్రాణాలు కోల్పోయారు. అయితే విమానం బిజె మెడికల్ కాలేజీ హాస్టల్ భవనాన్ని ఢీకొట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదం నుంచి తప్పించుకొనేందుకు కొందరు విద్యార్థులు బాల్కనీల నుంచి బయటకు దూకుతున్న వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. బిజె మెడికల్ కాలేజీ భవనాన్ని విమానం ఢీకొన్న వెంటనే భారీగా శబ్దం వచ్చింది. దీంతో భయపడిపోయిన విద్యార్థులు మూడో అంతస్థు బాల్కనీకి బెడ్‌షీట్లను కట్టి.. తమ ప్రాణాలు కాపాడుకొనేందుకు కిందకు దూకేశారు. అక్కడ ఉన్న స్థానికులు ఆ దృశ్యాలను వీడియో తీశారు. ఒకవైపు ప్రాణాలు కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో.. ప్రాణాలకు తెగించి విద్యార్థులు ఈ సాహసం చేశారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## సొంత నియోజకవర్గంలోనే మహిళలకు రక్షణ లేదు

**ఆడపిల్లల జోలికి సవ్తే అదే ఆఖరు రోజని బాబు అనలేదా**

**మరి శాంతిభద్రతలు ఏమయ్యాయో చెప్పాలి: రోజా**

తిరుపతి,జూన్ 17 : కుప్పం ఘటన తీవ్ర కలకలం రేపింది.. అయితే, కుప్పం ఘటన చాలా బాధాకరం అని మాజీ మంత్రి ఆర్కే రోజా ఆవేదన వ్యక్తం చేశారు.. సీఎం చంద్రబాబు నియోజకవర్గంలోనే మహిళపై ఇలాంటి దాడులు జరిగితే రాష్ట్రంలో మహిళల భద్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతిరోజు మహిళలపై.. చిన్నారులపై దాడులు, అత్యాచారాలు చేయడం.. చెట్టుకు కట్టేసి కొట్టడం జరుగుతున్నాయి.. ఇన్ని దారుణాలు దేశంలో ఇంకే రాష్ట్రంలో అయినా జరిగాయా?? అని ప్రశ్నించారు.. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివర రోజు అన్న సీఎం చంద్రబాబు ఇప్పుడేం సమాధానం చెబుతాడని నిలదీశారు. నీ సొంత నియోజకవర్గంలోనే మహిళను చెట్టుకు కట్టేసి కొడుతుంటే మీరేం చర్యలు తీసుకున్నారు.. అని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నేత ఆ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టాడు.. ఆ తెలుగుదేశం పార్టీకి నేతకు అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది చంద్రబాబు అన్నా.. హోమ్ మంత్రి అన్నా.. వారి పార్టీ కార్యకర్తలకే భయం లేదని విమర్శించారు.. ఎంత హింస చేస్తే అంత మంచి పదవి అని.. లోకేష్ చెప్పడంతో అంతా రెచ్చిపోతున్నారని ఆరోపించారు. అనంతపురంలో 14 మంది టీడీపీ నేతలు 14 ఏళ్ల అమ్మాయిని రేప్ చేస్తే ఎవరు పట్టించుకోలేదు? కనీసం పరిటాల సునీత ఆ అమ్మాయి పరామర్శించలేదు.. కుప్పంలో కూడా మహిళలు ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదు.. హోం మంత్రికి ఎంత అహంకారం ఉంటే బాధితురాలిని వీడియో కాల్ ద్వారా పరామర్శిస్తుందని ÷ర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత.. ఇలా మొత్తం ప్రభుత్వం ఫెయిల్యూర్ అని రోజా మండిపడ్డారు..

## ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టుల అణచివేత

**పాక్ దుర్నీతిని ప్రపంచదేశాలకు వివరించాం**

**భారత్ చర్యలను సమర్థించిన పలు దేశాలు**

**దౌత్యపరమైన విజయం సాధించామన్న ఎంపి మాధుర్**

అంబేద్కర్ కోనసీమ,జూన్ 17 : ఆపరేషన్ సిందూర్‌ని ప్రారంభించి టెర్రరిజం అణచివేతకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, యునైటెడ్ దేశాలను సందర్శించారు. ఈ బృందంలో ఎంపీ హరీష్ బాలయోగి కూడా ఉన్నారు. ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత మీడియాతో ఆయన మాట్లాడారు. ఐదు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపినట్లు వెల్లడించారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాలు ఇండియాకు మద్దతిచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఆ దేశాల ప్రతినిధులకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ ధన్యవాదాలు తెలిపారు. మే 24వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు వివిధ దేశాల్లో తాము పర్యటించామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ వెల్లడించారు. యునైటెడ్ నేషన్స్ పర్యటన అనంతరం ఇండియాకు చేరుకున్నామని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడదామని ఆయా దేశాలకు తాము వివరించామని అన్నారు. పాకిస్థాన్ మిలటరీ బేస్ క్యాంప్‌నకు ఇబ్బంది లేకుండా టెర్రరిస్టులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని భారత బలగాలు దాడులు చేశాయని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈ పర్యటన చేశామని చెప్పారు. న్యూయార్క్ 9/11 టెర్రరిస్ట్ దాడులను జ్ఞాపకం చేసుకుని, టెర్రరిజాన్ని అంతం చేయాలనే విషయాన్ని ఆయా దేశాల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశామని అన్నారు. తాము పర్యటించిన ప్రతి దేశంలో భారతదేశానికి మద్దతు లభించిందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ గుర్తుచేశారు.÷్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాల ప్రతినిధులకు భారతదేశం అండగా ఉంటుందని చెప్పామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. యుద్ధం పరిష్కారం కాదు కానీ టెర్రరిజం అంతం చేసే ప్రణాళికలకు అందరూ సహకరిస్తున్నారని అన్నారు. భార్య బిడ్డల ముందు పహల్గామ్‌లో భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపడం నీచమైన చర్య అని... దీనినే ప్రపంచ దేశాలకు తెలియజేశామని చెప్పారు. ఇండియాతో కలసి రావటానికి ప్రపంచ దేశాలు మొగ్గు చూపాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. పాకిస్థాన్ చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలకు తెలియజేశామని... వాస్తవాలను అందరూ గ్రహించారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సామాన్యులకు, పౌరులకు ఎలాంటి హాని జరగలేదని గుర్తుచేశారు. పక్క ప్రణాళికతో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశం తనకు కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలు

**షర్మిల ఫోన్‌ను ట్యాప్ చేసిన గత ప్రభుత్వం**

**చెల్లి సమాచారాన్ని అన్నకు చేరవేసినట్లు అనుమానాలు**

హైదరాబాద్,జూన్ 17 : తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అనేక మంది ప్రజాప్రతినిధులు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్‌కు గురైనట్లు ఇప్పటికే సిట్ గుర్తించింది. తాజాగా ఆ జాబితాలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా ఉన్నట్లు తేలింది. జగన్ చెలలెలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటపడింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అత్యంత గోప్యంగా షర్మిల మొబైల్స్ ట్యాప్ అయినట్లు తేలింది. షర్మిల కోసం కోడ్ భాష ఉపయోగించినట్లు సమాచారం. షర్మిల వాయిస్ రికార్డులు అయ్యాయని, ఎవరెవరితో మాట్లాడుతుంది అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నకు (వైఎస్ జగన్) చేరినట్లు తెలుస్తోంది. షర్మిల ఎవరెవరితో మాట్లాడే వారో ప్రతీ ఒక్కరిపై నిఘా పెట్టినట్లు సమాచారం. షర్మిల దగ్గరి మనుషులను పిలిపించి ఓ సీనియర్ పోలీస్ అధికారి వార్నింగ్ ఇచ్చినట్లు గుర్తించారు. తన ఫోన్లు ట్యాప్ అవుతున్నట్లు అప్పట్లోనే షర్మిల గుర్తించారు. ఈ క్రమంలో తన ఫోన్లు ట్యాప్ విషయంలో షర్మిల వద్ద కీలక సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం వైజాగ్ ఎయిర్‌పోర్టులో ఫోన్ ట్యాపింగ్‌పై వైఎస్ షర్మిల స్పందిచనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్టేట్‌మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. అలాగే జడ్పీ చైర్‌పర్సన్ సరిత కూడా తన ఫోన్ ట్యాప్ అయ్యినట్లు తెలపడంతో ఆమె వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. తాజాగా ఏపీసీసీ చీఫ్ షర్మిల ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన పోలీసులు.. ఆమెకు నోటీసులు పంపించే అవకాశం ఉంది. షర్మిలను కూడా సాక్షిగా పరిగణిస్తూ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో షర్మిల తెలంగాణలో ఉన్న సమయంలో ఆమె ఫోన్ ట్యాప్ జరగడం.. ఆమె కదలికలను అప్పటి ప్రభుత్వం ముందస్తుగానే తెలుసుకుని అరెస్ట్ చేయడం, అడ్డుకోవడం, హౌజ్ అరెస్టులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతే కాకుండా షర్మిల ఏయే రాజకీయ నాయకుడితో మాట్లాడుతుందన్న విషయాలతో పాటు వ్యక్తిగత కాల్స్‌ను ట్యాప్ చేసి జగన్‌కు సమాచారం అందించారనే అభియోగాలు ఉన్నాయి. ఈ క్రమంలో షర్మిల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తే ఈ కేసులో మరికొన్ని కీలకమైన అంశాలు బయటపడే అవకాశం ఉంది. అయితే షర్మిలను జూబ్లీహిల్స్ పోలీసులు సాక్షిగా పెట్టి స్టేట్‌మెంట్ రికార్డు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

## అహ్మదబాద్-లండన్ విమానంలో సాంకేతిక సమస్యలు

**అత్యసవరంగా అండన్ విమానం నిలిపివేత**



న్యూఢిల్లీ,జూన్ 17 : దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం ఇటీవల లండన్ వెళ్తుండగా అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఘటన మరవకముందే.. మరిన్ని విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడటం కలవరపెడుతోంది. తాజాగా అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన మరో విమానంలోనూ సాంకేతిక సమస్య ఎదురైంది. టేకాఫ్‌కు ముందే సమస్యను గుర్తించడంతో ఈ సర్వీసును రద్దు చేశారు.ఎయిరిండియా ఏఐ-159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం మంగళవారం మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరాల్సి ఉంది. ఈ క్రమంలోనే విమానంలో తనిఖీలు చేస్తుండగా.. సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో టేకాఫ్ నిలిపివేసి సర్వీసును రద్దు చేశారు. గత వారం నాటి విమాన ప్రమాదం తర్వాత లండన్‌కు వెళ్లాల్సిన తొలి షెడ్యూల్డ్ విమానం ఇదే కావడం గమనార్హం.జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఏఐ 171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం క్షణాల వ్యవధిలోనే కుప్పకూలి దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒకేఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక విమానం నివాస సముదాయంపై పడటంతో మరో 33 మంది మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ంఎ171 ÷÷-లట్ నంబర్‌ను ఎయిరిండియా పక్కనబెట్టింది. దాని స్థానంలో ఏఐ 159 నంబరును వినియోగించింది. ఇప్పుడదే సిరీస్ విమానంలో సాంకేతిక సమస్య ఎదురైంది. మరోవైపు, ఈ ఘటన తర్వాత పలు ఎయిరిండియా విమానాల్లో సాంకేతిక లోపాలు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ముంబయి వెళ్తున్న ఏఐ 180 విమానంలో సమస్య రావడంతో దాన్ని కోల్‌కతాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు.

## భార్య, కూతుళ్లకు నిత్య వేధింపులు

**తట్టుకోలేక రోకలిబండతో తండ్రినూ కూతురు దాడి**

**తండ్రి హతమవ్వడంతో పోలీసుల కేసు నమోదు**

నిజామాబాద్,జూన్ 17 : తల్లి, అక్కను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని ఓ యువతి.. కన్న తండ్రిని హత్య చేసింది. నిత్యం నరకం చూపడాన్ని సహించలేక ఈ ఘాతుకానికి ఒడిగట్టింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నవిపేట్ మండలం ధర్మారంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నర్సయ్య (54)కు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె పెళ్లి అయి విడాకులు తీసుకుని పుట్టింట్లోనే ఉంటోంది. ఈ క్రమంలో నర్సయ్య.. తన భార్య, పెద్ద కుమార్తెతో తరచూ గొడవ పెట్టుకోవడమే కాకుండా శారీరకంగా హింసించేవాడు. మంగళవారం కూడా నర్సయ్య గొడవ పడటంతో తల్లికుమార్తెలిద్దరూ ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. ఇంటికి వచ్చిన చిన్న కుమార్తెతో నర్సయ్య అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో విసిగిపోయిన ఆమె రోకలి బండతో తండ్రి తలపై మోది హత్య చేసింది. సమీప బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆమెను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## హైదరాబాద్ నుంచి నేరుగా ఇథియోపియా సర్వీస్

హైదరాబాద్,జూన్ 17 : హైదరాబాద్ నుంచి ఆఫ్రికాకు నేరుగా మొట్టమొదటిసారి విమాన సర్వీసు ప్రారంభమైంది. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి ఇథియోపియా రాజధాని అడ్డిస్ అబాబాకు నాన్-స్టాప్ సేవలను ప్రారంభించారు. దీంతో హైదరాబాద్ గ్లోబల్ కనెక్టివిటీ మరింత బలపడింది. ఈ సేవలను ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ నిర్వహిస్తోంది. అడ్డిస్ అబాబా నుంచి హైదరాబాద్‌కు సోమ, బుధ, శుక్రవారాల్లో.. హైదరాబాద్ నుంచి అడ్డిస్ అబాబాకు మంగళ, గురు, శనివారాల్లో సర్వీసులు నడపనున్నారు. ఈ విమాన సర్వీసుతో అడ్డిస్ ఇథియోపియాతో భారత వ్యాపార, పర్యాటక ప్రయాణికులకు మరింత అనుకూలత లభించనుంది. మరోవైపు భారత్‌లో వైద్యం చేయించుకునేందుకు ఆఫ్రికాలోని ఇథియోపియా, నైజీరియా, టాంజానియా, ఉగాండా, రువాండా, జాంబియా, కేమరూన్, కెన్యా దేశాల నుంచి అనేక మంది రోగులు వస్తుంటారు. అలాంటి వారికి ఈ విమాన సర్వీసు ఉపయుక్తంగా ఉండనుంది.

## ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

**సాంకేతిక కారణాలతో రద్దు చేసినట్లు వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్ 17 : అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా దుర్ఘటన తర్వాత, మంగళవారం ఏకంగా 7 విమానాలను రద్దు చేశారు. రద్దు చేసిన విమానాల్లో 6 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైన్ విమానాలు ఉన్నాయి. ఇటీవల, అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైంది ఈ రకం విమానమే. ముందుగా, సాంకేతిక లోపాల కారణంగా అహ్మదాబాద్ -లండన్, ఢిల్లీ-పారిస్ విమానాలను మంగళవారం రద్దు చేశారు. దీని తర్వాత, లండన్-అమృత్‌సర్, బెంగళూర్-లండన్ విమానాలు కూడా రద్దయ్యాయి. మా ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము మరియు వీలైనంత త్వరగా వారిని వారి గమ్యస్థానానికి చేర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాము. మేము హోటల్ వసతిని అందిస్తున్నాము. ప్రయాణీకులు రద్దు చేసుకుంటే ఉచిత రీషెడ్యూలింగ్‌పై పూర్తి వాపసులను కూడా అందిస్తున్నాము' అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. గత వారం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో 242 మందిలో ఒకరు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమానం డాక్టర్స్ హాస్టల్‌పై కుప్పకూలడంతో నేలపై చుట్టుపక్కల ఉన్న 33 మంది వరకు మరణించారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

**కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా భేటీ**

హైదరాబాద్,జూన్ 17 : జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు వివేక్ వెంకటస్వామి దంపతులు శాలువా కప్పి సత్కరించారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి కేబినెట్‌లో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో మంత్రి వివేక్ వెంకటస్వామి ముచ్చటించారు. సీఎం కూడా కాకా వెంకటస్వామితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పలు విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. రాష్ట్ర ఎకానమీకి అత్యంత కీలకమైన మైనింగ్ శాఖ బాధ్యతలను మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించిన సంగతి తెలిసిందే. గనుల ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఉపాధి, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లాంటి కీలక బాధ్యతలు ఆయనకు అప్పగించారు. వివేక్‌కు ఉన్న అనుభవం, రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శాఖలను కేటాయించారు.

### అమరావతి నిర్మాణంలో కీలక అడుగు

అమరావతి,జూన్ 17 : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. 2018 నుంచి పెండింగులో ఉన్న రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో రూ.1,329 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణం, రూ. 1,458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులను సీపీడబ్ల్యూడీ నిర్మిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ కార్యాలయం మెమోరాండం విడుదల చేసింది.

## సంపాదకీయం

# అప్పులు...కేసులు... దబాయింపులు !

ఉమ్మడి ఎపి రాష్ట్రాన్ని విడదీసిన తరవాత రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు లక్ష్యం నెరవేరిందా అంటే లేదనే చెప్పాలి. ఉమ్మడి ఎపికన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రం ఏర్పడ్డదే తమ అధికారం కోసం అన్నరీతిలో తెలంగాణలో దాదాపు పదేళ్ల పాటు టిఆర్ఎస్ లేదా బిఆర్ఎస్ రాజ్యమేలింది. ఐదేళ్లపాటు జగన్ కూడా ఎపిని సర్వనాశనం చేసి, అన్నింటా అవినీతిని జొప్పించారు. ఇలా దోపిడీ రాజ్యం నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో దోపిడీని ప్రజలు పట్టించుకోకుండా పందేరాలకోసం పడిగాపులు కాస్తున్నారు. ఇక తెలంగాణలో అయితే ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేసింది. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు గోదాట్లో పోసారు. ఇది పనికిరాని ప్రాజెక్ట్ అంటూ తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వ్యాఖ్యానించారు. ఇది వయబుల్ కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపెంకం,చేపల పెంకం, రైతుబంధు, ఈ కార్ రేసు వంటివన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇందులో పెట్టిన డబ్బులన్నీ స్వార్థానికి వాడుకున్నారు. కోట్లల్లో అవినీతి జరిగింది. దీనిపై విచారణ కూడా సీరియస్‌గా సాగడం లేదు. ఏడాదిన్నరయినా ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కూసూ తేలడం లేదు. ఇవన్నీ మరచిపోయి కెటిఆర్ సవాళ్లు విసురుతున్నారు. హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు. కవిత ఒంటికాలు మీద లేస్తున్నారు. మా నాయనకు నోటీసులు ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తప్ప ఇతరులు పాలనకు పనికిరారన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి కేసులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలి. నిజాయితీ నిరూపించుకోవాలి. కానీ నిగగ్గదీస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసరుతూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోసం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసరుతున్నారు. సవాళ్లు విసిరితే ఇక చట్టాలు ఎందుకు..? కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. విచారణకు హాజరు కావడానికి మందీ మార్బలాన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటున్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది..? మనీ లాండరింగ్ ఎక్కడిది..?. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది. జగన్ కూడా ఎపిలో కూటమి విఫలం అయ్యిందని విమర్శలు మొదలు పెట్టారు. అప్పులు చేసి ఏం చేశారో చెబితే బాగుండేది. కానీ అలాకాకుండా అధికారం కోసం ఇప్పటి నుంచే తనవంతుగా ఎదురుదాడి యత్నాలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ అవినీతిని విచారించేందుకు లోక్‌పాల్ లాంటి సంస్థలే శరణ్యం. ఈ దిశగా అడుగులు పడాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

# స్థానిక ఎన్నికల ఫీవర్




## పలకరింపులతో హల్‌చల్

నిజామాబాద్,జూన్17 : బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవిప్రకటించి చిత్తుశుద్ధి చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీలతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్ లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గ చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్‌ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు.మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయ తీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. పెళ్లిళ్లు, పేరంటాల సందర్భంగా గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి. ఇకపోతే జిల్లాలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లా పరిధిలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ సెగ్మెంట్‌లోని కొన్ని మండలాలున్నాయి.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అనిశ్చితి

### ఇప్పటికీ తేరుకోలేక పోతున్న భారత విద్యార్థులు

వాషింగ్టన్,జూన్17 : హెచ్1బి వీసాలను ఆసియావాసులు దుర్వినియోగం చేస్తున్నారనీ ఉన్నత చదువుకోసం వచ్చి ఉద్యోగాలను ఎగరేసుకుపోతున్నారనీ ప్రస్తుతం అమెరికాలో చెలరేగిపోతున్న విమర్శల వెనుకా మెజారిటీ శ్వేత జాతీయవాద విపరీత పోకడ వెల్లడవుతోంది. అమెరికన్ల ఉద్యోగాలను కొట్టేస్తున్నారన్న విమర్శ ఆసియావాసులను ప్రస్తుతం సంక్షోభంలోకి నెడుతోంది. దీనికితోడు ఏరివేత కార్యక్రమాలు, ఆంక్షలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఆందోళనలు వస్తున్నా ట్రంప్ లెక్క చేయడం లేదు. లాస్‌ఎంజిల్స్ ఆందోళనలను సైన్యంతో అణిచివేయించారు. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగాలు చేసే కాలాన్ని బాగా తగ్గించాలనే డిమాండు ఊపందుకుంటోంది. ఇది జరిగితే బాగా నష్టపోయేది భారతీయులే. లక్షలు ఖర్చుపెట్టి అమెరికాలో చదువుతున్న మొత్తం విదేశీ విద్యార్థుల్లో 25 శాతం పైగా భారతీయులే ఉన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లో పలుచోట్ల జనాకర్షణ, ఉన్మాద నినాదాలతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి సాధిస్తున్న నేతల్లో విపరీత జాతీయవాద పోకడలు లేని వాళ్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతల చేపట్టాక ఈ విపరీతం మోతాదు బాగా మించిపోతోంది. వలసదారులకు, శరణార్థులకు సురక్షిత ప్రదేశంగా ఉన్నప్పుడే అమెరికా ఘనత గొప్పగా ఉంటుందని కెన్నడి ప్రగాఢంగా చెప్పారు. పౌరహక్కుల చట్టమే లేకపోతే ప్రజాస్వామ్యం గురించి, సమన్యాయపాలన గురించి, పౌరసమానత్వం గురించి ప్రపంచానికి నీతులు చెప్పే నైతిక అర్హతే అమెరికాకు ఉండేది కాదు. అవకాశాల సీమగా ఇప్పటికీ అమెరికాను పరిగణిస్తూ ప్రతి ఏటా దాదాపు లక్షల మందికి పైగా ప్రజలు అక్కడికి వెళుతున్నారు. 2021-24 మధ్య సగటున ఏడాదికి 24లక్షల మంది అక్కడికి చేరుకున్నారు. 1965 నుంచి చూస్తే క్రమేపీ లాటిన్ అమెరికా, ఆసియా నుంచి అమెరికాకు వెళ్లే వారి సంఖ్య బాగా పెరిగింది. మొత్తం వలసదారుల్లో 50 శాతం వారే ఉన్నారు. ఇంతగా వెళుతున్న వారందరికీ అక్కడ సమభావనతో సమాజంలో స్వాగతం లభిస్తోందనీ ఇప్పటికీ చెప్పలేం. ఎన్నోరూపాల్లో శ్వేతజాతి ఆధిక్యతా ధోరణులు ఎదురవుతున్నాయి.

# పశ్చిమాసియా యుద్ధ వాతావరణం


## చమురు ధరలపై తీవ్ర ప్రభావం

### మరింతగా పెరగనున్న రూపాయి మారకం

న్యూఢిల్లీ,జూన్17 : పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చముఉ ధరలు పెరిగే ప్రమాదం ఉంది. అందేకాకుండా డాలర్ మారకం కూడా పెరిగే ప్రమాదం ఉంది. అలాంటి సంకేతాలు కూడా అందుతు న్నాయి. ఇరాన్ కనుక పట్టుదలకు పోతే చమురు రవాణాకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశాలు మెండుగా ఉ న్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం, రూపాయి పతనం ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటి ప్రభావం ధరలపై పడుతోంది. తద్వారా సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. సజావుగా ఉన్నప్పుడే దిద్దుబాటు చర్యలు ఉంటాయా అన్నది అనుమానంగానే ఉండేది. ఇప్పటికే ధరలు అదుపులోకి రావడం లేదు. నిరుద్యోగం తీరడం లేదు. రూపాయి విలువను కాపాడే ప్రయత్నాలు జరగడం లేదు. నేలవిడిచి సాము చేస్తున్న చందంగా కేంద్రం చర్యలు ఉంటున్నాయి. నిజానికి చైనాను చూసి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అధిక జనాభాను ఉపయోగించుకుని వస్తూత్పత్తిని పెంచుకుని ప్రపంచ మార్కెట్ పెంచుకునే ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే గత పదేళ్లుగా మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏనాడూ రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలు చేయలేదు. అందుకే డాలర్ ముందు రూపాయి తేలిపోతోంది. రోజురోజుకూ విలువ కోల్పోతూ తన రికార్డును తానే బద్దలుకొడుతోంది. ఇటీవల రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే..రూ. 87కు చేరువలో ఉంది. సమీపకాలంలో రూపాయి విలువ మరింత పతనం కావచ్చునని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. చమురు ధరలు పెరిగితే ఇది మరింత పతనం కావచ్చు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇదే సూచిస్తున్నాయి. అయినా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మాత్రం కొత్తంగా ఏయే పన్నులు వేయవచ్చో..వేటిని జిఎస్టీ కిందకు తీసుకుని రావవచ్చో అన్న ఆలోచనలో ఉన్నట్లుగా ఉంది. యూపిఎ పేమెంట్లపై సర్‌ఛార్జ్ విధిస్తారన్న వాదనలు బలంగా ముందుకు వచ్చాయి. కానీ తీవ్ర విమర్శలు రావడంతో..అలాంటిదేమీ లేదని సమాధానం వచ్చింది. 2014లో ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోదీ రూపాయి పతనం గురించి చేసిన వ్యాఖ్యలు అందరూ గుర్తుకు తెచ్చుకోవాల్సిన తరుణమిది. దేశ రక్షణ గురించి గానీ,రూపాయి పతనం గురించి గానీ మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి పట్టింపు లేదని మోదీ అప్పట్లో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు, ఆయన ప్రధాని కావాలని కోరుకున్న ప్రముఖులంతా రూపాయి పతనం మీద చేసిన వ్యాఖ్యలు అప్పుడే మరచిపోలేం. ఎందుకంటే రూపాయి పతనం అప్పటి కన్నా వేగంగా పతనం అవుతోంది. అప్పట్లో రూపాయి గురించి గుండెలు బాదుకున్న వారంతా ఇప్పుడు ఎందుకో నోరువిప్పడం లేదు. ఇప్పుడు రూపాయి పతనం ఎంతగా పడిపోతున్నా ఎందుకనో మన మౌనముని మోడీ మాత్రం నోరు విప్పడం లేదు. మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ దెప్పి పొడిచిన మోడీ ఇప్పుడు తాన అతిపెద్ద మౌనమునిగా మారారు. రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో ఆర్థిక నిపుణుల్లో ఆందోళన నెలకొంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దిద్దుబాటు చర్యలేవీ ఫలితాలు ఇవ్వడం లేదు. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మోదీ ప్రభుత్వానికి ఈ విషయమే పట్టని.. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. ఇదొక్కటే సరిపోదు. మనదేశ ఎగుమతులు పెరగాలి. మన మార్కెట్ పెరగాలి. మన వస్తువులు ప్రపంచాన్ని తాకాలి. అప్పుడే రూపాయికి బలం చేకూరుతుంది. మేకిన్ ఇండియా నినాదంగా మారడంతో వస్తూత్పత్తి పడిపోయింది. కార్మికులు పనులు లేకుండా పస్తులు ఉంటున్నారు. అందుకే గత పదేళ్ళలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25 శాతం పతనమైంది. అప్పట్లో నెలకు రూ.10వేలు సంపాదించేవారు సంసరాన్ని ఈడ్చుకుని వచ్చేవారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో నెలకు దాదాపు రూ.50వేల దాకా సంపాదించాలి. ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా అంటే లేదు. కాబట్టి రూపాయి పతనం వల్ల నష్టపోతున్నది పేదలు, మధ్య తరగతివారు, సామాన్యులే. పదేళ్ల కిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 87 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో విదేశాలకు వెళ్లే విద్యార్తులకు చదువులు భారంగా మారాయి. ఇదివరకు కూరగాయలు కొంటే 100 రూపాయలకి సంచినిండేది, ఇప్పుడు 500 రూపాయలు పెట్టినా నిండట్లేదు. ఒక్క కూరగాయలే కాదు, ఇంట్లో వాడే ప్రతీ నిత్యావసరం ధరా పెరుగుతూనే ఉంటుంది. పప్పుల ధరలు 250కి కిలోగా ఉన్నాయి. యుద్ధభయాలు ఇలాగే ఉంటే ధరలు మరింత పెరగడం ఖాయం. రూపాయి పతనం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు బాగా పెరుగుతాయి. మనం విదేశాల నుంచి చమురును ఎక్కువగా కొంటున్నాం, భారీగా చెల్లింపులు జరుపుతున్నాం కనుక విలువ ప్రభావం ఇక్కడ అధికంగా ఉంటుంది. చమురు రవాణా ఆగిపోతే మన అసవరాలకు ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి రావచ్చు. కోడిగుడ్డు ఒక రూపాయి నుంచి గత సంవత్సరం 5 రూపాయలు అయ్యింది. ఈ సంవత్సరం 7 రూపాయలు అయ్యింది. కోళ్ల దాణా, కరెంటు ఖర్చు, కూలీ వేతనాలు, నిర్వహణ ఖర్చులు, రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది. ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ ధరలు పెరుగుతూనే ఉన్నాయి.

# ప్రేమ మధురమైన అనుభూతి !

తిరుమల : భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ భాగవతం విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమై పోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి ఉండాలని కోరుకుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని చెబుతాడు. మన పురాణాలు, ఉపనిశత్తులు, అన్నీ ఇదే చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయిన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి.



ఆధ్యాత్మికం

# శారీరక శ్రమ లేకపోవడం వలనే అసంక్రమిక వ్యాధులు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి**



**పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ యోగ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని యోగ అభ్యాస కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆయుర్వేద విభాగం ద్వారా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వలన అసంక్రామిక వ్యాధులు అయిన రక్తపోటు, మధుమేహం మరియు ఒబేసిటీ లాంటి వ్యాధులు వస్తున్నాయని అన్నారు. కావున జీవన శైలిని మార్చుకొని, ప్రతిదినం కొంత సమయాన్ని వెచ్చించి యోగ చేయాలని అన్నారు. యోగ వలన శరీర అవయవాలు స్ట్రెచ్ కావడం జరిగి, శారీరక శ్రమ కలుగుతుందని , మానసిక ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. అందుకే రోజు యోగను దిన చర్య లో భాగం చేసుకోవాలని,. తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం వృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్, జిల్లా ఆయుష్ ఇన్చార్జి డాక్టర్ అరుణ, డి.పి. ఎం. ఓ. విద్యా సాగర్, ఆయుష్ వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దశాబ్దాల కృషికి 'పద్మశ్రీ' గౌరవం

**- మంద కృష్ణ మాదిగకు పెర్క శ్యామ్ సన్మానం**



**పెద్దపల్లి ప్రతినిధి :** భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు అందుకున్న ప్రముఖ సంఘ సంస్కర్త,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు పెర్క శ్యామ్ మంగళవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నిస్వార్థ సేవకు, నిరంతర పోరాటానికి ప్రతీకఅని, సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన అంకితభావం, దృఢ సంకల్పం అందరికీ ఆదర్శప్రాయమని, పద్మశ్రీ పురస్కారం ఆయన చేసిన కృషికి, త్యాగాలకు తగిన గుర్తింపు అని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఆయన స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం తాము కృషి చేస్తామని పెర్క శ్యామ్ పునరుద్ఘాటించారు. ఈ అవార్డు కేవలం మంద కృష్ణ మాదిగ కు మాత్రమే కాదని, దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన లక్షలాది మంది మాదిగ ప్రజలకు దక్కిన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు.

## సింగరేణి కార్పొరేట్ జీఎంలకు ఆత్మీయ సన్మానం





**యైటింక్లయిన్ కాలని. :** సింగరేణి కార్పొరేట్ కార్యాలయం నుండి ఇద్దరు జనరల్ మేనేజర్లు మంగళవారం రామగుండం రెండవ ఏరియాను సందర్శించారు. ఏరియాకు వచ్చిన కార్పొరేట్ జనరల్ మేనేజర్లు టి. శ్రీనివాసరావు, టి. వెంకట రామిరెడ్డి, లను ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య కార్యాలయంలోని తన ఛాంబర్ కు సాధారణంగా స్వాగతించి, శాలువాలు కప్పి, పూల మొక్కలను అందజేసి ఆత్మీయంగా సన్మానించారు. అనంతరం వారు ఏరియా జీఎం బి. వెంకటయ్య, ఏరియా ముఖ్య అధికారులతో సమావేశమై, ఏరియా గనుల్లో జరుగుతున్న ఉత్పత్తి ప్రమాణాలను, ఈ ఆర్థిక సంవత్సరానికి ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇతర అశాలపై చర్చించారు. ఈ కార్య క్రమంలో ఏరియా ఎస్ఓ టు జిఎం ఎం. రాముడు, ఓసిపి.త్రీ ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి పి.అరవింద రావ్, ఇతర అధికారులు మురళి కృష్ణ, ధనుంజయ, ఎస్.డి.ఎం. హుస్సైనీ, వెంకట రామచంద్ర, సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ఘనంగా విలీన విద్యా దినోత్సవం




**మానకొండూర్, జూన్ 17,:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని భవిత కేంద్రంలో బడిబాటలో భాగంగా మంగళవారం విలీన విద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బొమ్మల పెయింటింగ్స్ వేయబడిన నూతన భవనాన్ని మండల నోడల్ అధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ ప్రారంభించి విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో విలీన విద్య రిసోర్స్ పర్సన్‌లు ఉమ, రాంప్రసాద్, సి.ఆర్.పి మహేందర్, వసంత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేసేందుకు ప్రభుత్వం కృషి

**◆ రైతుకు ఎంతో లాభం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ◆ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు**

**◆ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**





**పెద్దపల్లి ప్రతినిధి:** రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సన్న వడ్లకు బోనస్ చెల్లించి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో లాభం చేసిందని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు.పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి, మల్యాల, మీర్జంపేట గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం మిర్జాంపేట గ్రామంలో 13 లక్షల రూపాయలతో దాతల సహాయంతో నిర్మించిన రామాలయం షెడ్డును ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రైతు భరోసా ఈ వర్షాకాల పంటకు ఈ తొమ్మిది రోజులలో తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది రైతులకు ఎంత భూమి ఉన్న రైతు భరోసా పడుతుందని అన్నారు. ఇప్పటికే రెండు ఎకరాల వరకు ప్రభుత్వం అందజేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసాతో పాటు, రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం వలన రైతులకు ఎంతో లాభం కలుగుతుందని అన్నారు. రైతుకు లాభం చేసిన ప్రభుత్వం ఈ 30 ఏళ్లలో నేను ఎప్పుడూ చూడలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతుకు ఎంతో లాభం జరుగుతుందన్నారు. నేను నియోజకవర్గంలో పాదయాత్ర చేసేటప్పుడు ఒక్క గింజ కటింగ్ లేకుండా ధాన్యం అందిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అందించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ఈ వేసవి కాలంలో టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించి రైతుల పంటలను కూడా కాపాడడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక ,మట్టి మాఫియా జోరుగా జరిగిందని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఇసుక మాఫియాను అరికట్టి ఎవరైనా ఇల్లు కట్టుకుంటే వారికి ట్రాక్టర్ల ద్వారా తీసుకపోయేందుకు వెసులుబాటు కల్పించానని అన్నారు. నియోజకవర్గంలో అక్కడక్కడ చెరువులలో ఇటుక బట్టీల యజమానులు ప్రస్తుతం బట్టీలకు మట్టిని ప్రభుత్వానికి లారీకి రూపాయలు 2700 జిల్లా కలెక్టర్ ధర నిర్ణయిస్తే ఆధర ప్రకారమే బట్టి యజమానులు మట్టిని తీసుకపోతున్నారని, ఈ మట్టి తీసుకపోవడంలో నేను ఎలాంటి అవినీతికి పాల్పడిన ఎవరైనా నిరూపిస్తే దానికి సిద్ధంగా ఉన్నానని మిర్జంపేట రామాలయం లోని ఈ దేవుని సాక్షిగా చెప్పుతున్నానని సవాల్ విసిరారు. మట్టి తీసుకపోయే యజమానులు రేపు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇటుక తక్కువ ధరకు ఇవ్వాలని వారికి చెప్పడం జరిగిందని వారు అందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో ఎంతమందికి భూమి ఉండి కట్టుకునే ఆలోచన ఉంటే అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పెద్దంపేట గ్రామంలో 2009లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పందిళ్ళ, లక్ష్మీపూర్, పెద్దంపేట మీదుగా కాల్వ శ్రీరాంపూర్ కోటి రూపాయలతో బీటీ రోడ్డు వేయించానని అన్నారు. 2009 నుంచి 2014 వరకు నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ఏ గ్రామాల్లో చేసిన అభివృద్ధి ఎక్కడ కనబడడం లేదన్నారు. మిర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతర రోడ్డుకు బీటీ రోడ్డు వేయిస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. వరితో పాటు రైతులు పంట మార్పిడి చేసి అధిక లాభాలు పొందాలని రైతన్నలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లంక సదయ్య, వంగల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య,మునీర్, బంగారి రమేష్, మాదాసు సతీష్ మరియు మండల నాయకులు మరియు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఎంపీడీవో పూర్ణచందర్ మరియు ఆయా గ్రామాల ప్రజలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**◆ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని**




**పెద్దపల్లి ప్రతినిధి :** మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టు పై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టెందుకు ఒక్కో మహిళా సభ్యురాలి పై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు.బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు.ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో చిన్న చిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం, వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలని అన్నారు. జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయడం పై శిక్షణ అందిస్తామని, దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు. కిరాణా షాపు, గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

**- అభినందించిన సిఐ రాం నర్సింహారెడ్డి**



**ధర్మపురి, జూన్ 17, (ది క్రైమ్ న్యూస్):** బస్టాండ్‌లో దొరికిన బంగారు గొలుసును పోలీసులకు అప్పగించి తన నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ ను ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి అభినందించారు. వివరాల్లోకి వెళ్తే మంగళవారం ధర్మపురి బస్టాండ్ ఆవరణలో ఉదయం వేళ తులం బంగారం చైను దొరకడం జరిగింది. ఆ బంగారం చైను సదరు ఆటో డ్రైవర్ ధర్మపురి పోలీస్ స్టేషన్ లో తోటి డ్రైవర్ లతో కలిసి సిఐ, ఎస్సై కి అప్పగించడం జరిగిందని తోటి ఆటో డ్రైవర్ లు తెలిపారు. అనంతరం పోలీసులు విచారణ జరిపి ఆ చైన్ పోగొట్టుకున్న ఓనర్ ని కనిపెట్టి వారికి అప్పగించడం జరిగిందని సిఐ రాం నర్సింహారెడ్డి తెలిపారు. ఆటో డ్రైవర్ నగునూరి నగేష్ ని ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ నిజాయితీ ని మెచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆటో యూనియన్ సభ్యులు, తోటి డ్రైవర్ లు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పట్టణములోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలను మంగళవారం పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఆది రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపల్లి శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారిని అలివేణి లతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డీలర్లు నకిలీ పురుగు మందులు ఎరువులు, విత్తనాలు అమ్మకూడదని స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు అన్ని సవ్యంగా కంట్రోల్ ఆర్డర్ ప్రకారం రిజిస్టర్లను నిర్వహించాలని సూచించారు. రైతులు కోరుకున్నటువంటి విత్తనరకాలను గాని , ఎరువులు కానీ పురుగు మందులు కానీ ఇవ్వాలని, గడువు ముగిసినటువంటి పురుగుమందులు కానీ విత్తనాలు కానీ ఎరువులను కానీ ఎప్పటికప్పుడు వెనక్కి తిరిగి పంపించాలని ఎట్టి పరిస్థితులలో రైతులకు అమ్మకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతు సోదరులకు వరిలో మధ్య కాలిక రకాలను వేసుకోవాలని సూచించారు.

# ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమే

**- సింగరేణి ఏరియా జీఎం వెంకటయ్య**



**యైటింక్లయిన్ కాలని. :** సింగరేణి రామగుండం రెండవ ఏరియా నుండి మంచిర్యాల జిల్లా జైపూర్, శ్రీరాంపూర్ ఏరియాలకు బదిలీపై వెళుతున్న అధికారులను మంగళవారం ఏరియా తోటి అధికారులు ఆత్మీయంగా సన్మానించారు. సాయంత్రం ఏరియా జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, ఏరియా నుండి జైపూర్ ఏరియాలోని ఎస్టిపిపి కి బదిలీపై వెళ్తున్న ఏరియా ఇంజనీర్ నరసింహారావు ను, ఇదే ఏరియా నుండి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వెళుతున్న ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ లను శాలువాలతో ఆత్మీయంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అలాగే తోటి ఉద్యోగులు వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిఎం వెంకటయ్య మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో బదిలీలు అనేవి సర్వ సాధారణమైన విషయమని, వెళ్లిన చోట కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి సంస్థకు గుర్తింపును తెస్తూ, వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓ టు జిఎం ఎం. రాముడు, వకీల్ పల్లి ఏజెంట్ ఎ. నెహ్రూ, ఓసిపి.త్రీ ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి పి. అరవింద రావ్, ఇతర అధికారులు మురళి కృష్ణ, సుజన్ మెహ్రా, వెంకట రామచంద్ర, ఉజ్వల్ బందోపాధ్యాయ, సుభాష్, జనార్ధన్, సునీత, షావేల్స్ సెక్షన్ ఇంచార్జ్ జనార్ధన్, షరీఫ్ మహమ్మద్, సతీష్ చక్రవర్తి, సిస్టం ప్రోగ్రామర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# టీ, టిఫిన్ సప్లైలో అపరిశుభ్రత, అసంతృప్తి

**యైటింక్లయిన్ కాలనీ. :** సింగరేణి రామగుండం రెండవ ఏరియా ఓసిపి.3 ప్రాజెక్ట్ క్యాంటీన్ సిబ్బంది, వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక కార్మికులు అసంతృప్తి చెందుతున్నారు. ప్రాజెక్టు, దాని అనుసంధానమైన విభాగాల్లో మొదటి, రెండవ షిఫ్టు లలో విధుల నిర్వహణలో ఉన్న కార్మికులకు టి బ్రేక్ సమయంలో ప్రాజెక్టు క్యాంటీన్ సిబ్బంది టి, టిఫిన్ లను సప్లై చేయడంలో పూర్తి నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని ప్రాజెక్టు బేస్ వర్క్ షాప్ కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు అనుసంధానంలోనే అన్ని విభాగాల్లో ప్రతిరోజు మొదటి షిఫ్ట్ లో టి, టిఫిన్, రెండవ షిఫ్ట్ లో టి సప్లై చేయడం జరుగుతుంది. అందులో భాగంగానే బేస్ వర్క్ షాప్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మొదటి, రెండవ షిఫ్ట్ లలో టీ, టిఫిన్ లను సప్లై చేయడంలో సిబ్బంది శుభ్రతను, సమయానుకూలాన్ని పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇక ఇక్కడ తగు సిబ్బంది లేరని కాదు, అవసరం మేరకు కంపెనీ సిబ్బందితో పాటు కాంట్రాక్టు కార్మికులు కూడా ఉన్నారని కార్మికులు అంటున్నారు. ప్రాజెక్టు క్యాంటీన్ సిబ్బంది, క్యాంటీన్ నుండి వ్యాన్ ద్వారా వర్క్ షాప్ క్యాంటీన్ కు సప్లై చేస్తున్న టి, టిఫిన్ లు అపరిశుభ్రమైన స్టీల్ క్యాన్ల లో సప్లై చేస్తుందని, ఇక వాటినే తీసుకుంటున్నామని, ఫలితంగా అనారోగ్యాల పాలవుతున్నామని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. తీరా టి, టిఫిన్లు వచ్చాక, ప్లేట్లు ఉంటే చెంచాలు తక్కువగా ఉండటం, చెంచాలు ఉంటే ప్లేట్లు తక్కువగా ఉంటున్నాయని, అంతేకాకుండా టి, టిఫిన్ లను సప్లై చేసే వ్యాన్ టీ బ్రేక్ టైంకు సమయానుకూలంగా రావడంలేదని కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. టి, టిఫిన్ సప్లై చేసే విధానంలో శుభ్రత పాటించాలని సిబ్బందిని పలుమార్లు మందలించినప్పటికీ



వారిలో మార్పు రాలేదంటూ కార్మికులు మండిపడుతున్నారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సమస్యపై ప్రాజెక్టు యాజమాన్యం దృష్టి సారించి, సమయానుకూలంగా సుబ్రత తో కూడిన టి, టిఫిన్ లు సప్లై జరిగేలా చూడాలని, అలాగే ప్రాజెక్ట్ క్యాంటీన్ సిబ్బంది పై తగిన చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

# రావికంటి రామయ్య గుప్త సేవలు ఆదర్శప్రాయం

## - జయంతి కార్యక్రమంలో వక్తలు





**రామగిరి జూన్ 17:** కవిగా, ఉపాధ్యాయునిగా రావికంటి రామయ్య గుప్త సమాజానికి అందించిన సేవలు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. రామయ్య గుప్త 89వ జయంతి సందర్భంగా మంగళవారం మంథనిలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. రామయ్య గుప్త సామాజిక సమస్యలపై అక్షరాయుధాలు సంధించారని, అవినీతి అక్రమాలను నిర్భీతితో ఎండగట్టారని అన్నారు. ఉపాధ్యాయుడిగా వేలమందిని తీర్చిదిద్దారని కొనియాడారు. వారి స్మారకంగా ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. కొండేల మారుతి , రాజమౌళిగౌడ్, బోగోజు శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, రామడుగు మారుతి, నాగమల్ల కృష్ణ తదితరులు మాట్లాడారు. రామయ్య గుప్త వ్యక్తిత్వాన్ని, కవిత్వాన్ని వర్ణిస్తూ పుల్లూరు నాగేశ్వర్ రచించిన పద్యాలను రావికంటి మనోహర్ ఆలపించారు.అనంతరం రామయ్య గుప్త తనయుడు రావికంటి శ్రీనివాస్ ను గట్టు నాగన్న తదితరులు ఘనంగా సన్మానించారు. విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంశీ, రమేశ్, ఉపాధ్రక్షుడు కొమురవెల్లి సమ్మయ్య, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, సుదర్శన్, రావికంటి శ్రీనివాస్, గుండా శైలజ తదితరులు నివాళులు అర్పించి పూలమాలలు సమర్పించారు.

## కార్యకర్తకు కాంగ్రెస్ జిల్లా నాయకుడి చేయూత



**శంకరపట్నం, జూన్ 17,:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కేశవపట్నంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త లింబాద్రికి ఇటీవల ప్రమాదం జరుగగా విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ మంగళవారం బాధితుడిని పరామర్శించి మానవత్వాన్ని చాటుకుంటూ 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి చేయూత నందించాడు. ఆపదలో ఉన్న తనను తన పార్టీ నాయకుడు ఆదుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గట్టు తిరుపతి గౌడ్ కు లింబాద్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు.

# నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు




**గన్నేరువరం, జూన్ 17,:** కరీంనగర్ జిల్లాలో ఇటీవల జరిగిన ఎస్ఐల బదిలీల్లో భాగంగా గన్నేరువరం మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.నరేందర్ రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి ఆర్జీ.2 ఏరియాలో "యోగా" ఆసనాలు





**యైటింక్లయిన్ కాలని.:** సింగరేణి రామగుండం రెండవ ఏరియా గనులపై మంగళవారం ఉద్యోగులు యోగా సాధన చేశారు. సంస్థ ఛైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాలను అనుసరిస్తూ, శారీరక శ్రమను, మానసిక రుగ్మతలకు దూరంగా, మానసిక ఉల్లాసానికి దగ్గరగా ఉండేందుకు గాను, ఉదయం ఏరియా లోని ఏరియా కార్యాలయం, ఏరియా సెక్యూరిటీ కార్యాలయం, వకీల్ పల్లి గని, ఓసీపీ.3 ప్రాజెక్ట్, ఏరియా వర్క్ షాప్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లలో విధులు నిర్వహిస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులు యోగా ఆసనాలు వేశారు.

## హెడ్ క్వార్టర్ గా రామగిరి రత్నాపూర్ సబ్ స్టేషన్

### - ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి



**రామగిరి, జూన్ 17:** రామగిరి మండలం రత్నాపూర్ 33/11 కెవి సబ్ స్టేషన్ మండల హెడ్ క్వార్టర్ గా చేస్తూ ఎన్ పిడిసిఎల్ సిఅండ్ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రత్నాపూర్ గ్రామంలో సింగరేణి యాజమాన్యం సహకారంతో రూ.4.50 కోట్లతో ఈ సబ్ స్టేషన్ నిర్మాణం జరిగింది. కాగా బేగంపేట లో సబ్ స్టేషన్ ఉండగా ఉండేది. దీనిని ఇక్కడి నుండే విద్యుత్ ఆపరేషన్ పనులు జరుగుతుండేవి. ఈ క్రమంలో రత్నాపూర్ లో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం జరిగింది. దీనితో వినియోగదారుల, ప్రజల సౌకర్యార్థం రామగిరి రత్నాపూర్ సబ్ స్టేషన్ లో ఏఈ తో పాటు ఆపరేషన్స్ అన్ని పనులు ఇక్కడి నుంచే జరుగాలని ఎస్ఈ మాధవరావు, మంథని డిఈ వెగ్గలం ప్రభాకర్ లు తెలిపారు. వినియోగదారులందరు తమ సేవలు స్థానికంగా వినియోగించుకోవాలని ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

# మైనర్లుతో వాహనాలు నడిపిస్తే యజమానులపై కేసులు

## - కాటారం డీఎస్పి సూర్యనారాయణ




**కాటారం జూన్ 17 (హైదరాబాద్ న్యూస్):** మైనర్లకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేయించే వారిపై కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్పి సూర్యనారాయణ హెచ్చరించారు. కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బస్వాపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలుడుతో ట్రాక్టర్ యజమాని వెన్నపురెడ్డి సమ్మయ్య ట్రాక్టర్ తో పనిచేయిస్తుండగా ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేశారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేస్తే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తా.బాల కార్మిక చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని కాటారం డీఎస్పి సూర్యనారాయణ హెచ్చరించారు,

# మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తా

## - కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోమైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలంగాణ కార్మిక, మైనింగ్ శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లికి చెందిన మైనారిటీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీర్జా అహ్మద్ బేగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీల కోసం ప్రవేశపెట్టే పథకాలను రాష్ట్రంలోని మైనార్టీలందరికీ అందేటట్టు చూడాలని,రాబోయేఅన్ని సంక్షేమ పథకాలతోపాటు ముస్లిం యువతకు నైపుణ్యాభివృద్ధి, విద్యకు ఆర్థిక సాధికారత అవసరమని దానికి తమ వంతు కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి డాక్టర్ వివేక్ సానుకూలంగా స్పందించి, మైనార్టీల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరిస్తనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్జా జావిద్ బేగ్, మీర్జా సాజిద్ బేగ్, మీర్జా మొహిద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బందు లబ్ధిదారులు మధ్యవర్తులను నమ్మవద్దు..

## - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్




**జమ్మికుంట జూన్ 17 :** జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని దళితబంధు లబ్దిదారులు తమ యొక్క 2వ విడత దళిత బందు యూనిటికి సంబందించిన అప్లికేషన్స్ (7) రోజులలోగా మున్సిపల్ కార్యాలయము లో గానీ, వార్డు ఆఫీసర్ లకు గానీ ఇవ్వాలని, వాటితో దళితబందు పాస్ బుక్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రము, మొదటి యూనిట్ బిల్స్, 2వ విడత కొటేషన్, ఫర్మ్ నోటరీ, ట్రేడ్ లైసెన్స్ జతపరచి మున్సిపల్ కార్యాలయములో ఇవ్వవలసిందిగా కోరారు. అలాగే కార్యాలయ సిబ్బంది గాని, కార్యాలయములో విధులు నిర్వహించే వారు కాని, మధ్యవర్తులు ఏమైనా డిమాండ్ చేసినచో ఆధారాలతో సహా ఏసీబీ వారికి గాని, తనకు గాని ఫిర్యాదు చేయవచ్చునని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ప్రకటనలో తెలిపారు.

# రోడ్ ఎక్కిన కోరపల్లి గ్రామ ప్రజలు..




**జమ్మికుంట జూన్ 17 :** కోరపల్లి గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి జరుగుతున్న అక్రమ భూ కబ్జాల విషయంపై బోయిని సమ్మయ్య అనే వ్యక్తి చేస్తున్న భూకబ్జాల విషయంలో తను ఒక గుంట మీద కూడా మోకపై లేకున్నా నేడు సుమారు 20 నుండి 30 ఎకరాల మధ్యలో భూమిని తన పేరు మీద తన కుటుంబ సభ్యుల పేర్లు మీద తన అనుచరుల పేరు మీద రిజిస్ట్రేషన్ చెప్పించుకోవడం జరిగిందని,ఇందులో అసలు విషయం ఏమిటంటే గత ఎన్ని సంవత్సరాల క్రితం వచ్చినటువంటి సాదా బైనమా ఆర్ ఓ ఆర్ చట్టం కింద ఏదైతే పట్టాలు చేపించారో అదే క్రమంలో అప్పుడున్న అధికారులతో కుమ్మక్కై కేవలం 13బి తయారుచేసుకొని సుమారు 22 నుండి30 ఎకరాల మధ్యలో భూమిని చాలా విలువైన భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ముఖ్యంగా ఇందులో అంబేద్కర్ ఆట స్థలం ఒక ఎకరం, చర్చి ప్రార్థన మందిరం మరియు ఇతర విలువైన భూములు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ధరణి చట్టంలో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ లపై భూబాధితులు పోరాడి అలిసిపోయారు. వారికి ఏం దిక్కుతోచని స్థితిలో రేవంత్ రెడ్డి సర్కార్ లో భూభారత్ అనే కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది ఈ సందర్భంగా కోరపల్లి వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలకు సంబంధించిన ఎవరైతే ఉన్నారో వారు, చర్చి ప్రార్థన మందిరం అయినటువంటి భూమిని కూడా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ విషయంపై మంగళవారం రోజున కోరపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి భూ భారతి సదస్సులో బాధితులు అందరూ కలిసి తమ తమ సమస్యల మీద జమ్మికుంట మండల తహసిల్దార్ కు దరఖాస్తులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు సంపత్, ఈశ్వర్, పుల్లూరు పోచయ్య, ఐలయ్య, అనిల్, ప్రభాకర్, భాస్కర్, గిరవెన శ్రీనివాస్, కొమురయ్య తిరుపతమ్మ ,కవిత,లక్ష్మి పూలమ్మ , సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**ముత్తారం.జూన్.17.:**ముత్తారం మండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో 2025-26 సంవత్సరానికి 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నూతన విద్యార్థుల చేరికలు స్వీకరించబడుతున్నాయని ప్రిన్సిపాల్ కేసరి సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ప్రవేశానికి విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని,అన్ని గ్రూపుల వారికి సీట్లు అందుబాటులో ఉన్నాయని, బాలికలకు వసతి గృహం సౌకర్యం ఉందని అన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత పత్రాలతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తెలిపారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో పాఠ్యపుస్తకాలు స్టేషనరీ అమ్మకాలను ఆపాలి: ఎస్ఎఫ్ఎస్ఐ



**సుల్తానాబాద్, జూన్ 17:** భారత శ్రీ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు స్టేషనరీ అమ్మకాలను అరికట్టాలని మంగళవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో లాభార్జన ధ్యేయంగా విచ్చలవిడిగా టై, బెల్ట్, స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు సంబంధిత స్టేషనరీ లాంటివి అన్ని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యాపారం చేస్తున్నారు అని, దీనివల్ల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక భారం తో అనేకమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే నిబంధనల కు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు స్టేషనరీ లాంటివి అమ్ముతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తమన వేణి అభిరామ్ నాయకులు అనిల్, నరేష్, ప్రదీప్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులకు శుభవార్త.. ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్




ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం

టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

# సింగరేణి బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- మారిన మార్కెట్ పరిస్థితిలకు అనుగుణంగా సింగరేణి ఎదగాలి
- బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలి
- సింగరేణి ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**గోదావరిఖని ప్రతినిధి :** 45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం భూపాలపల్లి లోని సింగరేణి జిఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సిఎం తెలిపారు. గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియా లది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రపంచంలో ఉన్న క్రిటికల్ మినరల్స్ కుఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్‌ను నియమించు కోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్టు అవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మానవీయ కోణం కూడా ఉండాలని తెలిపారు. సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. . సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించాం, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





# జిఎం కార్యాలయంలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**గోదావరిఖని ప్రతినిధి :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 లోని అన్ని గనులు డిపార్ట్ మెంట్ లలో ముందస్తు సాముహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా జియం కార్యలయం నందు ఉద్యోగులు అధికారులతో సాముహిక యోగా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు ఆర్జీ-1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గోనటం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్జీ-1 జియం డి.లలిత్ కుమార్ మాట్లడుతూ ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక్క గంట సమయం కెటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధింస్తుందని ఇట్టి యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించినదని సంస్థలో పని చేయుచున్న ఉద్యోగులు వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని సింగరేణి సంస్థ చైర్మన్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఇట్టి కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా బహుళ ప్రాచుర్యం పొంది నేడు ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తున్నదని దీనిని అందరు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని అందరి చేత యోగ ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగినది. ఆలాగే ఆర్జీ-1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్ లలో ఉద్యోగులచే సాముహిక



యోగా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, సిఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఓ హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, జిఎం ఆఫీస్ సిబ్బంది యోగ శిక్షకులు అన్నపూర్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై కేసులు

- మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతు న్నారని, రేవంత్ రెడ్డి తన 18 నెలల పాలనలో కేటీఆర్ పై 14 కేసులు పెట్టారని మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గుంపు మేస్త్రి రేవంత్ రెడ్డి కుట్రలో భాగంగా ఏసీబీ కార్యాలయానికి విచారణకు తెలంగాణ భవన్ నుంచి వెళ్తున్నా సందర్భంగా కేటీఆర్ ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, 420 హామీల ఊసే లేదన్నారు. ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. కేటి రామన్న కడిగిన ముత్యంలా బయటికి రావాలని అంజనేయ స్వామి నీ వేడుకుని వారికి అంజనేయ స్వామి దీవెనలు ఉంటాయని మా వానరా సైన్యం తోడుగా ఉంటుందని రామన్న తెలిపామని చెప్పారు. ఈ కార్యక్రమం మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.



## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.






# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రిం చడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారిం చడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.



# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?

మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్ఫరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం



మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శు భ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

## ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు - అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



## ఆహా..భలే మజా..! ఈ తాటి ముంజలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



తాటికల్లు తెలియనివారుండరు.. వైద్యులు సైతం తాటికల్లుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. దాంతో తాటికల్లుకు ప్రస్తుతం గిరాకీ మరింతగా పెరిగింది. తాటికల్లులో ఖనిజ లవణాలు, విటమిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి.. ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛమైన తాటికల్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలని పెద్దలు చెబుతుంటారు. ఇప్పటికే పలు పరిశోధనల్లో కూడా తేలిపోయింది. అయితే, తాటికల్లు మాత్రమే కాదు.. ఇప్పుడు తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే.. అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. తాటి ముంజలలో విటమిన్ ఎ, విటమిన్ కె వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి కాలంలో శరీరం చాలా త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. అలాంటి పరిస్థితుల్లో తాటిముంజలు శరీరాన్ని హైడ్రేట్ గా మారుస్తాయి. డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తాటి ముంజలను తినాలని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. స్థూలకాయంతో బాధపడేవారు తాటిముంజలను తినాలి. ఈ పండులో క్యాలరీ కంటెంట్ చాలా తక్కువ. తాటి ముంజలు తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయదు, ఎందుకంటే అందులో ఎక్కువ నీరు ఉంటుంది. పొట్ట సమస్యలకు తాటి ముంజలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.. పొట్టను చల్లబరచడంలో చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను పెంచడం ద్వారా ఎసిడిటీ సమస్యను దూరం చేయడంలో సహాయపడుతుంది. తాటిముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. దాంతో రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లివర్ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. తాటి ముంజలు తినడం వలన చెడు కొలస్ట్రాల్ పోయి మంచి కొలస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తుంది.

## సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?



మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కువ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా  మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

# గిల్ చరిత్ర సృష్టించే అవకాశం!?

## 18ఏళ్ల తర్వాత ఇంగ్లండ్‌లో సిరీస్ గెలిచే చాన్స్

విరాట్ కోహ్లీ, ధోనీ టెస్టులలో భారతదేశం అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరిగా పరిగణిస్తారు. కానీ వారు తమ సుదీర్ఘ కెరీర్‌లో ఒక్కసారి కూడా ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలవలేదు. టీమ్ ఇండియా చివరిసారిగా 18 సంవత్సరాల క్రితం ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 18 సంవత్సరాల తర్వాత, టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. గిల్ కెప్టెన్సీలో భారత్ ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఇది జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ సిరీస్‌లో గిల్ తొలిసారిగా కెప్టెన్‌గా ఆడనున్నాడు. అతనికి ఇది అంత సులభం కాదు. కానీ గిల్ జట్టులో కెఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు, మ్యాచ్ స్వరూపాన్ని మార్చే సత్తా కలిగి ఉన్న ఆటగాళ్లు వీళ్లంతా. అటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియా ఇంగ్లండ్‌కు గట్టి పోటీనిస్తుంది. ఈ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌ను కూడా గెలుచుకోవచ్చు. ఒకవేళ ఈ జట్టు అలా చేయగలిగితే, 18 సంవత్సరాల తర్వాత భారత జట్టు ఇంగ్లండ్‌లో సిరీస్‌ను గెలుచుకుంటుంది. భారత జట్టు చివరిసారిగా 2007లో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. అప్పుడు రాహుల్ ద్రవిడ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.భారతదేశం, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జూన్ 20 నుంచి



హెడింగ్లీలో జరగనుంది. అదే సమయంలో, రెండో టెస్ట్ జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లో ప్రారంభమవుతుంది. మూడో మ్యాచ్ జులై 10 నుంచి లార్డ్స్‌లో జరగనుంది. సిరీస్‌లో నాల్గో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. అదే సమయంలో, సిరీస్‌లో చివరి మ్యాచ్ జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్‌లో జరుగుతుంది.శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.ఇప్పుడు భారత క్రికెట్ కీలక దశలో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి ముగ్గురు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. రవీంద్ర జడేజా కూడా %ు%20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో భారత టెస్ట్ జట్టు కొత్త శకం ఆరంభం కానుంది. ఈ మార్పు దశలో జట్టు నిర్వహణ, సెలక్షన్ కమిటీ చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించాలని నిర్ణయించింది.క్రిక్‌బ్లాగర్ ప్రకారం, అజిత్ అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా కొనసాగవచ్చని %దీజజ×% వర్గాలు తెలిపాయి. అతని పదవీకాలం పొడిగించవచ్చని సమాచారం. కానీ దానిని నిర్ధారించడానికి బోర్డు పూర్తి ప్రక్రియను అనుసరిస్తుంది.అజిత్ అగార్కర్ జూలై 2023లో చీఫ్ సెలెక్టర్‌గా సెలెక్ట్ అయ్యాడు. ఆయన ఆధ్వర్యంలో భారత జట్టు 2024 %ు%20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది. ఈ సమయంలో భారత జట్టు 2023 %ాణ×% ప్రపంచ కప్ ఫైనల్ ఆడింది. సోర్స్ ప్రకారం అనేక అంశాలపై భారత జట్టు నిర్వహణపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల టెస్ట్ రిటైర్మెంట్‌లో ఆయన పాత్ర ఉందని కూడా చెబుతారు. ఇప్పుడు ఇంగ్లండ్ టెస్టు సిరీస్ కూడా వీళ్లందరికి కీలక మలుపుగా చెబుతారు.

# స్పోర్ట్స్



## బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినివ్వండి

### ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్

ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు.. ఆ టీమ్ తో తొలి టెస్ట్ ఆడేందుకు ఇంకా నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికీ కూడా ప్లేయింగ్ లెవన్ పై ఎలాంటి అప్డేట్ లేదు. సాధారణంగా టాస్ వేసిన తర్వాత మాత్రమే ప్లేయింగ్ లెవన్ పై స్పష్టత వస్తుంది. ఈసారి కూడా అదే తరహాను టీమిండియా ఫాలో కావచ్చు. అయితే పర్యటన ప్రారంభానికి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పినట్లుగా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ సిరీస్ లో కేవలం 3 మ్యాచ్ లు మాత్రమే ఆడే అవకాశముంది. అయితే తన ఏయే టెస్టుల్లో బరిలోకి దిగాలనే దానిపై టీమ్ మేనేజ్మెంట్ మల్లగుల్లాలు పడుతోంది. తాజాగా దీనిపై ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ వ్యాఖ్యానించాడు. ఫలానా టెస్టుల్లో ఆడించాలని టీమిండియాకు సూచించాడు.. బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినిచ్చి, తర్వాత జరిగే రెండు టెస్టుల్లో ఆడిస్తే బాగుంటుందని హాగ్ తెలిపాడు. ఇందుకు సంబంధించిన వ్యూహాన్ని కూడా వివరించాడు. తొలి టెస్టులో బుమ్రా లేకపోవడం వల్ల అతనికి తగినంత విశ్రాంతి లభిస్తుందని, తొలి టెస్టు ఫలితంతో రెండో టెస్టులో బరిలోకి ఎలా ఆడాలనేదానిపై ఒక స్పష్టత వస్తుందని పేర్కొన్నాడు. ఇక బుమ్రా వరుసగా రెండు టెస్టుల్లో బరిలోకి దిగితే ఇంగ్లాండ్ జట్టు ఒత్తిడిలో పడిపోతుందని, దాంతో టీమిండియా పని కాస్త సులభం అవుతుందని వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత మిగిలిన రెండు టెస్టుల్లో ఏ టెస్టుల్లో ఆడించాలనేది టీమిండియా మేనేజ్మెంట్ నిర్ణయం అప్పటి పరిస్థితులను బట్టి తీసుకోవాలని సూచించాడు. 32 వికెట్లతో ఆసీస్ ను వణికించాడు. అయితే ఐదో టెస్టులో గాయపడి దాదాపు నాలుగు నెలలపాటు క్రికెట్ కు దూరమయ్యాడు. అందుచేత అతనిపై వర్క్ లోడ్ పడకుండా, తెలివిగా కొన్ని మ్యాచ్ లలో ఆడించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ టూర్ లో మూడు మ్యాచ్ ల్లో మాత్రమే బుమ్రా ఆడనున్నాడు. ఇక ఈ టూర్ ద్వారా భారత 37వ టెస్టు కెప్టెన్ గా శుభమాన్ గిల్ నిలవనున్నాడు. రోహిత్ శర్మ నుంచి తను వారసత్వాన్ని స్వీకరించనున్నాడు. రోహిత్ తో పాటు విరాట్ కోహ్లీ కూడా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేల మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. దీంతో వీరిద్దరి స్థానాలను భర్తీ చేయాలని పలువురు క్రికెటర్లు తహతహ లాడుతున్నారు. ముఖ్యంగా కరుణ్ నాయర్ లాంటి వెటరన్ క్రికెటర్ చాలా కాలం తర్వాత వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా యూజ్ చేసుకుని, జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలని భావిస్తున్నాడు. అలాగే మరికొంత మంది తమ లక్కును పరీక్షించుకోనున్నారు.

## ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైన యువ ఆటగాళ్ళు

భారత క్రికెట్ జట్టు దాదాపు ప్రతి ఫార్మాట్ ఈ నెల నుండి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో ఇండియా సీనియర్, ఇండియా అండర్-19, ఇండియా- మహిళల జట్టు, ఇండియా దివ్యాంగ్ జట్టు ఉన్నాయి. అయితే ఇండియా- ప్రయాణం ఇప్పుడు ముగిసింది. జూన్ 20 నుండి ఇండియా సీనియర్ జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత జూన్ 24 నుండి జులై 23 వరకు జరిగే అండర్-19 జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ పర్యటనకు స్పెషల్ అట్రాక్షన్ గా వైభవ్ సూర్యవంశీ, కెప్టెన్ ఆయుష్ మాత్రే. కాగా ఈ పర్యటన కోసం జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం గాయపడిన ఇద్దరు ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చారు. ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున అద్భుతంగా రాణించిన ఆయుష్ మాత్రే భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గత ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 35 బంతుల్లో సెంచరీతో సహా 252 పరుగులు చేసిన 14 ఏళ్ల పేలుడు బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ జట్టులో ఉన్నాడు. గత సంవత్సరం %ాబాణు%లో జరిగిన అండర్-19 ఆసియా కప్‌లో సూర్యవంశీ, మాత్రే భారత రన్నరప్ జట్టులో కూడా ఉన్నారు. అదే సమయంలో, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ అభిజ్ఞాన్ కుండును జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఈ ఇండియా-ఇంగ్లాండ్ అండర్-19 మ్యాచ్ లాఫ్‌బరో విశ్వవిద్యాలయంలో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ అవుతుంది. ఆ తర్వాత హోవ్, నార్తాంప్టన్ , వోర్సెస్టర్‌లో ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్ ఉంటుంది. దీని తర్వాత, ఇంగ్లాండ్ అండర్-19తో రెండు మల్టీ-డే మ్యాచ్‌లు వరుసగా బెకెన్‌హామ్, చెల్మ్స్‌ఫోర్డ్‌లో జరుగుతాయి. భారత అండర్-19 జట్టు: ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుండు, హర్వాన్ష్ సింగ్, ఆర్ఎస్ అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహా, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, ఆన్మోల్జీత్, డిపెప్పు, డిపెప్పు, డిపెప్పు, డిపెప్పు, డి. వన్డే సిరీస్ కోసం ఇంగ్లాండ్ అండర్-19 జట్టు థామస్ రీవ్ (కెప్టెన్), రాల్ఫీ ఆల్బర్ట్, బెన్ డాకిన్స్, జాడెన్ డెన్లీ, రాకీ ఫ్లింటాఫ్, అలెక్స్ ఫ్రెంచ్, అలెక్స్ గ్రీన్, జాక్ హోమ్, జేమ్స్ ఇస్బెల్, బెన్ మేయెస్, జేమ్స్ మింటో, ఐజాక్ మొహమ్మద్, జోసెఫ్ మూర్స్, సెబ్ మోర్గాన్, అలెక్స్ వేడ్.





## అక్రమ బెట్టింగ్ యాప్ లపై ఈడీ విచారణ

### యాప్ లను ప్రోత్సహించారని క్రికెటర్ల పై దర్యాప్తు

భారతీయ మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేష్ రైనా కష్టాల్లో పడినట్లు కనిపిస్తున్నారు. వారి పేర్లు చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంలో వినిపిస్తున్నాయి. ఈ విషయంలో యువరాజ్, హర్భజన్, రైనా కాకుండా, బాలీవుడ్ నటులు సోనూ సూద్, ఊర్వశి రౌతేలా పేర్లు కూడా వచ్చాయి. ఈడీ ఈ విషయంలో అందరినీ ప్రశ్నిస్తోంది. ఈ విచారణ 1%ఇడీవ్% వంటి నిషేధిత ప్లాట్‌ఫామ్‌ల ప్రచారానికి సంబంధించినది.ఈ ప్లాట్‌ఫామ్‌లు ప్రకటనలు, ఇప్పుడు మార్గాల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ భావిస్తోంది. 1%ఇఎవ్% వంటి ప్లాట్‌ఫామ్‌లు సెలబ్రిటీలతో కలిసి పెద్ద సంఖ్యలో ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ చెబుతోంది. నివేదికల ప్రకారం, ఈ ప్లాట్‌ఫామ్‌లు 1%ఇఎవ్% వంటి పేర్లను ఉపయోగించి ప్రచారం చేస్తున్నాయని ఈడీ విచారణలో తేలింది. ఇటువంటి ప్లాట్‌ఫామ్‌లు వెబ్ లింక్‌లు, %ాం=% కోడ్‌ల ద్వారా వినియోగదారులను అసలైన చట్టవిరుద్ధమైన బెట్టింగ్ సైట్‌లకు పంపే పని చేస్తాయి. ఈడీ ప్రకారం, ఇది భారతీయ చట్టాలను నేరుగా ఉల్లంఘించడమే. ఈ ప్లాట్‌ఫామ్‌లు తమను నైపుణ్యం ఆధారిత గేమ్‌లుగా చెప్పుకుంటాయని ఈడీ తెలిపింది. కానీ, ఇవి రిగ్గ్ అల్గారిథమ్‌ను ఉపయోగిస్తాయి. దీని కారణంగా ఇవి జూదం పరిధిలోకి వస్తాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరగడం ఇదే మొదటిసారి కాదు. 2023-24లో ప్రసిద్ధ మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ కుంభకోణం, ఇందులో చాలా మంది రాజకీయ నాయకుల పేర్లు వచ్చాయి. మాజీ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పేరు కూడా ఇందులో ఉంది, ఈ కుంభకోణంలో లబ్ది పొందారని ఆరోపించారు. బఘేల్ ఆరోపణలను రాజకీయ ప్రేరేపితంగా పేర్కొన్నారు. మహాదేవ్ ప్రమోటర్లు, ప్రస్తుతం దుబాయ్ నుంచి బహిష్కరణను ఎదుర్కొంటున్నారు, వారు ఆపరేషన్‌ను కొనసాగించడానికి అనేక ఫెయిర్‌ప్లే యాప్‌లను తయారు చేశారు. ఈడీ ప్రకారం మహాదేవ్ కేసులో చట్టవిరుద్ధమైన లాభం ?6,000 కోట్లకుపైగా ఉంటుందని అంచనా.

## 5 బంతుల్లో 5 వికెట్లు..

### సత్తాచాటిన స్పిన్నర్ దిగ్వేశ్ రాఠి

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ స్పిన్నర్ దిగ్వేశ్ రాఠి మరోసారి వార్తల్లోకెక్కాడు. అయితే ఈసారి తన అద్భుత ప్రదర్శనతో వార్తల్లో నిలిచాడు. అతడు 5 బంతుల్లోనే 5 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. దీనికి సంబంధించిన వీడియోను లఖ్?నవూ ఓనర్ సంజీవ్ గోయెంకా సోషల్ మీడియాలో షేర్ చేశారు.ఒక స్థానిక టీ20 లీగ్‌లో సోమవారం జరిగిన మ్యాచ్?లో స్పిన్నర్ దిగ్వేశ్ అదరగొట్టాడు. ఈ లెగ్‌స్పిన్నర్ వరుసగా 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. దిగ్వేశ్ స్పిన్ మాయకు నలుగురు బ్యాటర్లు క్లీన్ బౌల్డ్ అవ్వగా, ఒక ప్లేయర్ ఎల్?బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్?లో నాలుగు ఓవర్ల తన స్పెల్?లో దిగ్వేశ్ 28 పరుగులిచ్చి మొత్తం 7 వికెట్లు నేలకూల్చాడు.దీంతో దిగ్వేశ్ సూపర్ పర్ఫార్మెన్స్?ను మెచ్చుకుంటూ లఖ్‌నవూ యజమాని సంజీవ్ గోయెంకా అతడి బౌలింగ్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.'స్థానిక టీ20 లీగ్?లో దిగ్వేశ్ 5 బంతుల్లో 5 వికెట్లు తీసిన వీడియో ఇది. అతడికి ఇలాంటి స్కిల్స్ ఉండడం వల్లే ఐపీఎల్- 18లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున సత్తా చాటి వెలుగులోకి వచ్చాడు' అని గోయెంకా రాసుకొచ్చారు. 'దిగ్వేశ్ రాఠి 5 స్టార్స్' అని లఖ్?నవూ సూపర్ జెయింట్స్? సోషల్ మీడియా ఎక్స్?లో ట్వీట్ చేసింది. కాగా, ఇటీవల ముగిసిన ఐపీఎల్?లో దిగ్వేశ్ తన ప్రదర్శనతో కంటే వివాదాలతోనే ఎక్కువగా ఫేమస్ అయ్యాడు. వికెట్ పడగొట్టిన అనంతరం అతడు చేసుకునే సిగ్నేచర్ సెలబ్రేషన్స్? కాంట్రవర్సీ అయ్యింది. దీంతో ఐపీఎల్ అడ్మినిస్ట్రేషన్ అతడికి మూడుసార్లు ఫైన్ కూడా విధించింది. ఓవరాల్?గా ఈ సీజన్?లో దిగ్వేశ్ 13 మ్యాచ్?ల్లో 14 వికెట్లు పడగొట్టాడు. 2024లో జరిగిన మెగావేలంలో లెగ్ స్పిన్నర్? దిగ్వేశ్?ను లఖ్?నవూ సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది.

# గంభీర్ ఆటగాళ్లను మేనేజ్‌చేయలేకపోతున్నాడు

## వ్యూహాలు రచించడంలో కోచ్‌గా గంభీర్‌కు తిరుగులేదు

### మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు



ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు కోచ్‌గా గంభీర్‌కు ఈ సిరీస్ పరీక్షగా నిలవనుంది. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినా.. టెస్ట్ క్రికెట్‌లో ఘోర పరాజయాలను చవిచూసింది.గంభీర్ పర్యవేక్షణలో బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ గెలిచిన టీమిండియా.. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్టుల సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-3తో కోల్పోయింది. ఈ వరస పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను చేజార్చుకుంది. ఈ క్రమంలోనే గంభీర్ కోచింగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి.తాజాగా గంభీర్ కోచింగ్ గురించి మాట్లాడిన టీమిండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వ్యూహాలు రచించడంలో కోచ్‌గా గంభీర్‌కు తిరుగులేదని, కానీ ఆటగాళ్లను సరిగ్గా మేనేజ్‌చేయలేకపోతున్నాడని, ఇదే అతని కోచింగ్‌లో లోపంగా మారిందన్నాడు. ఈ ఒక్క విషయాన్ని గంభీర్ సరిచేసుకోవాల్సిఉందన్నాడు.'వ్యూహాత్మకంగా గౌతమ్ గంభీర్ చాలా మంచి కోచ్. ఆటగాళ్లను మేనేజ్ చేసే విషయంపై అతను మరింత ఫోకస్ పెట్టాలి. కానీ అతని గురించి చెప్పాల్సిన విషయం ఏంటంటే.. తన ఆటగాళ్ల కోసం ఎదురు చూస్తాడు. అయితే కెప్టెన్‌గా దూకుడుగా ఉన్నట్లు కోచ్‌గా ఉంటానంటే కుదరదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. కోచ్‌గా విభిన్నమైన వ్యక్తులను నడిపించాల్సి ఉంటుంది. వారు మెరుగైన ప్రదర్శన చేస్తారని నమ్మి మైదానంలోకి పంపించాల్సి ఉంటుంది. కోచ్‌గా ఇది అతిపెద్ద సవాల్'అని కార్తీక్ అభిప్రాయపడ్డాడు.ఇప్పటికే జట్టుపై పూర్తి ఆధిపత్యం చెలాయిస్తున్న గంభీర్.. సీనియర్ ఆటగాళ్లందర్నీ ఒక్కొక్కరిగా జట్టుకు దూరం చేస్తున్నాడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో అతను విజయాలు సాధించకపోతే ఈ విమర్శలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది.

విశ్వజ



# ఎండాకాలం ఫ్రిడ్జ్‌లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్ పెట్టేవారికి షాకింగ్ న్యూస్..

## వారికైతే మరణం గ్యారెంటీ!

ఈ రోజుల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడకం విపరీతంగా పెరిగింది. సీసా బాటిళ్లతో కూడిన వాటర్ బాటిళ్లు మార్కెట్లో చాలా రకాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ, ఎక్కువమందీ ఇంట్లో ఫ్రిజ్‌లో ప్లాస్టిక్ బాటిళ్లనే ఎక్కువగా వాడతారు. దీనికి కారణం, సీసా బాటిళ్లను తీసుకోవడం చాలా ఖరీదైనది. అలాగే వాటిని తీసుకున్న తరువాత కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే అవి పగిలిపోతాయి. కానీ ప్లాస్టిక్ బాటిళ్ల ధర చౌకగా ఉంటుంది. కింద పడ్డ కూడా అంత సులభంగా పగలవు. అందుకే ఎక్కువ మంది వీటిని వినియోగించడానికి ట్రై చేస్తుంటారు. కానీ ఈ ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం కొన్ని ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుంది. అవి మన ఆరోగ్యంపై ప్రతికూలమైన ప్రభావాన్ని చూపిస్తాయి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం రండి. ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం వల్ల వచ్చే ప్రమాదాలు ప్లాస్టిక్ బాటిళ్లను ప్రస్తుత కాలంలో ఎన్నో రసాయనాలు వాడి తయారు చేస్తున్నారు. వాటి మనం ప్రతిరోజూ వాడే విధానం, వాటిలోని రసాయనాలు కరిగి మన శరీరంలోకి చేరే అవకాశం ఉంటుంది. అలాగే అందులోని బ్యాక్టీరియా, ప్రమాదకరమైన ప్లాస్టిక్ కణాలు అంతా మన శరీరంలోకి చేరి.. ప్రమాదకరమైన క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడే అవకాశాన్ని సృష్టిస్తాయి. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లను వాడడం అనేది అత్యంత జాగ్రత్తగా చేయాల్సిన ప్రక్రియ. ఈ రెండు తప్పులు చేయకుండా ఉంటే, మట్టి కుండలోని నీళ్లు చల్లగా మారుతాయి!" ప్లాస్టిక్ బాటిళ్లను వాడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: బాటిళ్లను తరచూ మార్చడం: ఫ్రిజ్‌లోని ప్లాస్టిక్ బాటిళ్లను ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. ఒకే బాటిల్‌ను చాలా కాలం వాడడం వల్ల, అది మురికితో నిండిపోతుంది. అలాగే అందులో బక్టీరియా పెరుగుతుంది. అలాగే, ప్లాస్టిక్ బాటిళ్లలోని రసాయనాలు నీటిలోకి లీక్ అవటం వల్ల.. అందులోని ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు శరీరంలోకి ప్రవేశించవచ్చు. "తరచుగా శృంగారంలో పాల్గొంటే ఈ అరుదైన వ్యాధి వస్తుందట.. లక్షణాలు ఎలా ఉంటాయంటే?" ఎన్ని రోజుల్లో ప్లాస్టిక్ బాటిళ్లు మార్చాలంటే సాధారణంగా, ప్లాస్టిక్ బాటిళ్లను 6 నెలలలోపు మార్చడం మంచిది. కొన్ని అధిక నాణ్యత కలిగిన ప్లాస్టిక్ బాటిళ్లు 12 నెలల వరకు వాడొచ్చు. అయితే, బాటిల్ పగిలిపోయినట్లయితే, దుర్వాసన వచ్చిందని గమనిస్తే వెంటనే మార్చాలి. గ్లాస్ మరియు స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు గ్లాస్ వాటర్ బాటిళ్లు, సాధారణంగా, 2-3 సంవత్సరాల పాటు ఉపయోగించవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు కూడా 2 సంవత్సరాల తర్వాత కచ్చితంగా మార్చాల్సిన అవసరమైతే ఉంటుంది. ఇవి స్థిరమైన పదార్థాలతో తయారు కావడంతో పాటు తొందరగా పాడవకపోవడంతో వాటిని ఎక్కువగా కాలం వినియోగించుకునేందుకు ఆస్కారం ఉంటుంది. ప్రతిరోజూ శుభ్రం చేయడం బాటిళ్లను సరైన పద్ధతిలో శుభ్రం చేయడం చాలా ముఖ్యం. ప్రతి రోజు వాటిని వేడి నీటి మరియు సబ్బుతో శుభ్రం చేయడం వల్ల అందులో బక్టీరియా పెరుగుదలను నివారించవచ్చు. శుభ్రతను పాటించడం వలన బాటిల్ శుభ్రంగా ఉండడంతో పాటు అందులో పోసే నీరు కూడా పరిశుభ్రంగా ఉంటుంది. ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయాలు: గ్లాస్ బాటిళ్లు: గ్లాస్ బాటిళ్లను ఉపయోగించడం చాలా మంచి ప్రత్యామ్నాయం. ఇవి లీకేజి సమస్య లేకుండా, ఆరోగ్యానికి ప్రమాదకరం కాని పదార్థాలను విడుదల చేయవు. స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు: ఇవి కూడా మంచి ఆప్షన్. ఇవి దృఢంగా ఉండి, ఎక్కువ కాలం వాడటానికి సరైనవి. ఇవి పగిలిపోవడం లేదా లీక్ అవడం చాలా అరుదు. తగిన జాగ్రత్తలు ప్లాస్టిక్ బాటిళ్లలో నీటి నిల్వ చేయడానికి, మంచి నాణ్యత కలిగిన బాటిళ్లను మాత్రమే తీసుకోవడం మంచిది. బాటిళ్లను మూసివేసి ఉంచుకోవడం వల్ల బయట జంతువులు, ధూళి, కురుపులు వాటిలో చేరకుండా ఉంటాయి. సీసా లేదా స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లలోనే నీటి నిల్వ చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# రంగురంగుల ఆహారాలతో ఆరోగ్యం పదిలం..!

మనం తినే ఆహారంలో వివిధ రకాల పోషకాలు సమతుల్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించగలుగుతాం. అందుకే పోషకాహార నిపుణులు మనం తినే ఆహారంలో అన్ని రంగుల్లోని పండ్లు, కూరగాయలు ఉండాలంటున్నారు. ముఖ్యంగా రెయిన్‌బో(ఇంద్ర ధనుస్సు) డైట్ ఫాలో అవ్వాలని చెబుతున్నారు. ఏంటీది అనేకదా..!. ఏం లేదండీ ఇంద్రధనుస్సులోని ఏడు రంగుల్లో ఉండే కూరగాయాలు, పండ్లు తీసుకుంటే అన్ని రకాల పోషకాలు శరీరానికి అందడమే గాక చక్కటి ఆరోగ్యం కూడా మన సొంతం అవుతుందని చెబుతున్నారు. ఈ డైట్ వల్ల జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చని అంటున్నారు. అలాంటి ఈ రెయిన్‌బో డైట్‌లో రంగుల వారీగా ఉండే కూరగాయాలు, పండ్లు వర్గీకరణ, వాటి ప్రయోజనాలు గురించి సవివరంగా తెలుసుకుందామా..! ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉంటాయని మనకు తెలుసు. అలాగే రెయిన్‌బో డైట్ అంటే ఎరుపు, పసుపు, ఊదా, ఆకుపచ్చ, నారింజ వంటి వివిధ రంగుల్లో పండ్లు, కూరగాయలను కలిగి ఉంటుంది. అందులోని ప్రతి రంగుతో కూడిన కూరగాయాలు, పండ్లు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో చూద్దామా..! రెడ్ ఫుడ్స్: ఇవి లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. అందువల్ల ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే గాక కేన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ రంగు కూరగాయలు, పండ్లు ప్రోస్టేట్, మూత్ర నాళం, డీఎన్ఏ ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. అందువల్ల ఎరుపు రంగులో ఉండే యాపిల్స్, చెర్రీస్, నారింజ, బెర్రీలు, పుచ్చకాయలు, ఎర్ర ద్రాక్ష, బీట్‌రూట్‌లు, టమోటాలు మొదలైనవి తప్పక తినమని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ ఫుడ్స్: క్లోరోఫిల్ పుష్కలంగా ఉండటం వల్ల అవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి జీర్ణక్రియకు తోడ్పడతాయి. అలాగే శరీరానికి కావాల్సిన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఈ ఆహారాలు కంటి, ఊపిరితిత్తులు, కాలేయం, కణాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. త్వరగా గాయాలు నయం అవ్వడంలో, చిగుళ్ల ఆరోగ్యంలో సహాయపడతాయి.

# మైగ్రేన్ తలనొప్పి వేధిస్తుందా?

# అయితే ఈ జాగ్రత్తలు తీసుకోండి



మైగ్రేన్ ఇది ఒక విపరీతమైన తలనొప్పి. మైగ్రేన్ తో బాధ పడేవారు మరే ఇతర పనులపైనా ఫోకస్ పెట్టి పని చెయ్యలేరు. అసలు మైగ్రేన్ తలనొప్పి ఎందుకు వస్తుంది? మైగ్రేన్ తలనొప్పి సాధారణంగా ఒకవైపున గుచ్చుకున్నట్టు, కొట్టుకున్నట్టు ఒక రకమైన బాధను కలిగిస్తూ వచ్చే తలనొప్పి. ఏదైనా కాంతిని చూసినా, శబ్దాన్ని విన్నా భరించలేని సున్నితత్వం తో కూడిన తలనొప్పి. వికారం, వాంతులు వంటి లక్షణాలతో కూడినటువంటి తలనొప్పి. మైగ్రేన్ తలనొప్పికి కారణాలు ఎన్నో మైగ్రేన్ తలనొప్పి తో బాధపడే వారికి కళ్ళ చుట్టూ నొప్పి, దృష్టిలో మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. ఒత్తిడి వల్ల, నిద్రలేమి సమస్యల వల్ల, హార్మోన్లలో జరిగే మార్పుల వల్ల, జన్యుపరమైన అంశాల వల్ల కూడా మైగ్రేన్ వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ రావడానికి ఇది అని పర్టిక్యులర్ గా కారణాన్ని చెప్పలేము. మైగ్రేన్ దీర్ఘకాలంగా ఉంటే, అది మానసిక ఒత్తిడిని పెంచి పనిసామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మైగ్రేన్ నియంత్రించకపోతే నరాల సమస్యగా మారే అవకాశం దీర్ఘకాలిక మైగ్రేన్ గల వ్యక్తులు తరచుగా మానసిక, శారీరక అనారోగ్యానికి గురవుతారు. మైగ్రేన్ నియంత్రించకపోతే, అది నరాల సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. ఈ తలనొప్పికి తగినంత నీరు తాగకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, మితిమీరిన కాఫీ లేదా ఆల్కహాల్ తీసుకోవడం వంటి అనేక కారణాలు కూడా ఉంటాయి. స్మోకింగ్, బహుళ రకాల రసాయనాలతో తయారైన ప్రాసెస్డ్ ఫుడ్ కూడా మైగ్రేన్ తలనొప్పికి కారణం అవుతుంది. ఆహారపు జాగ్రత్తలు మైగ్రేన్ ఉన్నవారు గ్లుటెన్, ప్రాసెస్డ్ ఫుడ్, ఆల్కహాల్, కాఫీ, చాక్లెట్, ఎక్కువ ఉప్పు, కారంగా ఉండే ఆహారం ఎక్కువ తినకూడదు. బదులుగా ఆకుకూరలు, పండ్లు,కూరగాయలు తీసుకోవాలి తగినంత నీరు, పొటాషియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. తరచుగా ఆహారాన్ని మానేయకుండా ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్ ,అలాగే రాత్రికి పళ్ళు తింటే మైగ్రేన్‌ను తగ్గించే అవకాశం ఉంది. మైగ్రేన్ నివారణ మార్గాలు నియంత్రిత జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం, సమయానికి నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించడం వంటి మార్పులు మైగ్రేన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ యోగాసనాలు, ధ్యానం చేయడం వల్ల మైగ్రేన్ తీవ్రత తగ్గే అవకాశం ఉంది. ఎక్కువ నీరు తాగడం,తొందరగా జీర్ణం అయ్యే తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది , రాత్రి సమయంలో ఆలస్యం చేయకుండా తొందరగా భోజనం చేసే తగినంత విశ్రాంతి తీసుకోవడం కూడా మైగ్రేన్ ను తగ్గించడానికి దోహదం చేస్తుంది.

# లెమన్‌గ్రాస్ టీతో ఎన్ని లాభాలో తెలుసా..!



మనం ఎన్నో రకాల టీల గురించి విన్నాం. వాటిలో కొన్ని ఆరోగ్యకరమైన గ్రీన్ టీ వంటి పలు పానీయాలు గురించి కూడా విన్నారు. అలాంటి కోవకు చెందిన నిమ్మగడ్డి టీ గురించి విన్నారా. దీని వల్ల కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. జీర్ణక్రియ దగ్గర నుంచి బరువు తగ్గడం, రోగ నిరోధక శక్తి వరకు ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందించగలదు ఈ టీ. అలాంటి ఈ లెమన్‌గ్రాస్ టీని ఎలా తయారు చేస్తారు? దీని వల్ల కలిగే లాభలేంటో సవివరంగా తెలుసుకుందామా..! లెమన్ గ్రాస్ టీ తయారీ విధానం..కావాల్సినవి:నీళ్లు: నాలుగు కప్పులు, నిమ్మగడ్డి: మూడు కాడలు (పచ్చివి), తేనె: మూడు చెంచాలు (బెల్లం కూడా వేసుకోవచ్చు) తయారీ: ముందుగా గిన్నెలో నీళ్లు పోసి స్టౌ మీద ఉంచి బాగా మరిగించుకోవాలి. అందులో నిమ్మగడ్డి వేసి మరో పది నిమిషాలు మరిగించి, ఆవిరి బయటికి రాకుండా మూతపెట్టేయాలి. కప్పులో తేనె వేసుకొని, తేనీటిని అందులోకి వడకట్టుకోవాలి. చక్కటి పరిమళంతో పసందైన నిమ్మగడ్డి టీ రెడీ!. మధుమేగ్రస్తులు బెల్లం ఉపయోగించొచ్చు లేదా వేయకుండా తీసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు..దీనిలో ఉండే సిట్రల్ జెరేనియల్ గుండె జబ్బులు, స్ట్రోక్‌లు వంటివి రాకుండా కాపాడుతుంది. యాంటీ కేన్సర్ సామర్థ్యాలను కలిగి ఉంది. లెమన్ గ్రాస్‌లో ఉండే ఔషధ గుణాలు కేన్సర్‌తో పోరాడటంలో సహాయపడతాయి. సెల్ డెత్‌కు కారణమయ్యే వాటిని నివారించేలా రోగ నిరోధక శక్తిని పెంచి కేన్సర్‌తో పోరాడగలిగే శక్తిని ఇస్తుంది. గ్యాస్ట్రిక్ అల్సర్లకు వ్యతిరేకంగా ప్రభావవంతంగా ఉంటుంది. రక్తపోటుని తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేగాదు ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల నిమ్మరసం మూత్ర ఉత్పత్తిని పెంచి రక్తపోటును తగ్గిస్తుంది.కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుందిబరువు తగ్గడంలో సహాయపడుతుంది, జీవక్రియను నియంత్రిస్తుంది. శరీరం నుంచి అదనపు వ్యర్థాలను తొలగించి జీవక్రియను వేగవంతం చేస్తుంది. రుతుక్రమంలో ఎదురయ్యే అధిక రక్తస్రావం వంటి అసౌకర్యాలను తగ్గిస్తుంది. ఇది ఎంత సురక్షితమైనదైనప్పటికీ అతిగా తాగితే దుష్ప్రభావాలను ఎదుర్కొనక తప్పదు. అవేంటంటే..తల తిరగడం, ఆకలి పెరగటం, నోరు పొడిబారడం, తరుచుగా మూత్రవిసర్జన, అలసట, దద్దుర్లు, దురద, శ్వాస ఆడకపోవడం, వేగవంతమైన హృదయ స్పందన వంటి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ గర్భవతిగా ఉన్నట్లయితే, వాళ్లలో తక్కువ హృదయ స్పందన రేటు లేదా తక్కువ పొటాషియం స్థాయిని కలిగి ఉంటే ఎట్టిపరిస్థితుల్లో లెమన్‌గ్రాస్ టీని తాగకూడదు.

## రాజసాన్ని ఒలకబోస్తున్న క్రిస్టల్.. మార్బుల్ టీ పాట్ సెట్లు

నూరిన పచ్చడి తీసి పెట్టాలన్నా, పులుసు కాచిపెట్టాలన్నా ఒకప్పుడు రాతిచిప్ప ఉండేది. గల్లుప్పు ఇల్లూ అదే. ఈ తరం మరిచిపోయిన ఆ రాతి వస్తువు తరహాలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్లు వస్తున్నాయిప్పుడు. రకరకాల రాళ్లతో చేసిన ఇవి రంగుల్లో, ఆకర్షణీయంగా కనిపించడమే కాదు%Ѐ% ఘనంగా రాజసాన్నీ ఒలకబోస్తున్నాయి. వీటిలో టీ తాగడం మనసుకు ఉత్సాహాన్నే కాదు, సాంత్వననీ ఇస్తుందని నమ్మేవాళ్లూ ఉన్నారు. ఆ సంగతులేంటో మనమూ చూద్దాం. కొత్తతరం ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకుంటూనే ఉంటుంది. అయితే నేల విడిచి సాము చేయకుండా, పాత కొత్తల మేళవింపుగా ముందుకు వెళ్లడం అన్నది ఇంటీరియర్ నుంచి ఇంట్లో వస్తువుల దాకా అన్నింటా ట్రెండుగా మారింది. ఆ కోవలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్‌లని చెప్పుకోవచ్చు. సహజ రాళ్లతో తయారైన ఇవి మామూలు పింగాణీ కప్పులతో పోలిస్తే చూసేందుకు భిన్నంగా, అందంగా కనిపిస్తాయి. నేలలో దొరికే విభిన్న రంగుల రాళ్లూ, ఉపరత్నాలతో ఈ టీ పాట్‌లు, కప్పు సాసర్ సెట్‌లను తయారు చేస్తున్నారు. తెలుపు, లేత గులాబీ మొదలు నారింజ, నీలంలాంటి నిండైన రంగుల దాకా ఉంటున్నాయిందులో. రాయి అంతా గీతలు ఉన్నట్టు కనిపించి, వివిధ వర్ణాల్లో దొరికే ఒక రకం సహజ రాయి ఆనిక్స్ కూడా ఈ కోవలో ఉంది. అంతేకాదు, క్వార్ట్జ్ క్రిస్టళ్లతోనూ, గ్రీన్ మార్బుల్‌తోనూ కూడా ఈ టీ సెట్లను తయారు చేస్తున్నారు.

# డీలాపడిన ఎగుమతులు.. గత నెలలో 2.17 శాతం పతనం

న్యూఢిల్లీ : వరుసగా రెండు నెలలుగా పెరుగుతూ వచ్చిన ఎగుమతులు మళ్లీ డీలాపడ్డాయి. గడిచిన నెలకుగాను ఎగుమతులు 2.17 శాతం తగ్గాయి. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన ఎగుమతులతో పోలిస్తే 38.73 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఇదే నెలలో దేశీయ దిగుమతులు కూడా ఏడాది ప్రాతిపదికన 1.7 శాతం తగ్గి 60.61 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. దీంతో వాణిజ్యలోటు(ఎగుమతులు-దిగుమతుల మధ్య వ్యత్యాసం) 21.88 బిలియన్ డాలర్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే నెలలో 22.51 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యలోటు..ఏప్రిల్ నెలలో 26.42 బిలియన్ డాలర్లుగా నమోదైంది. పసిడి, క్రూడాయిల్ దిగుమతులు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలలు(ఏప్రిల్ నుంచి మే వరకు) ఎగుమతులు 3.11 శాతం పెరిగి 77.19 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 8 శాతం ఎగబాకి 125.52 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీంతో వాణిజ్యలోటు 48.33 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయిల్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపాయి. గత నెలలో బియ్యం, ఇనుప ఖనిజం, జెమ్స్ అండ్ జ్యువెల్లరీ, ఇంజినీరింగ్, పలు టెక్స్టైల్ ఉత్పత్తుల ఎగుమతులు ప్రతికూలానికి పడిపోయాయి. దీంతోపాటు పెట్రోలియం ప్రొడక్ట్ ఎగుమతులు కూడా 30 శాతం పడిపోయి 5.6 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే నెలలో క్రూడాయిల్ దిగుమతులు 26.14 శాతం తగ్గి 14.75 బిలియన్ డాలర్లకు పరిమితమవగా, గోల్డ్ దిగుమతులు 12.6 శాతం తగ్గి 2.5 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.



# సేవలరంగం అభివృద్ధితో ఆర్థిక సుస్థిరత

### గ్రామస్థాయిలో కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు

### 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి

### ప్రధాన నగరాల్లో ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించండి

### ప్రణాళిక శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు



అమరావతి,జూన్ 17 : రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ అ2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ఎ÷-లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర్ణయించారు. 48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమతిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. అలాగే.. సర్క్యూలర్ ఎకనామి సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఏపీలో ఇకపై ఎ÷-లాస్టిక్ రహిత నగరాలు ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ లోగా ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, 4 ప్రధాన నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని పూర్తిగా అరికట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగ్స్ వినియోగం పెంచాలని సూచించారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## అక్రమంగా అమ్ముతున్న డిఫెన్స్ మద్యం పట్టివేత

### మాజీ ఆర్మీ ఉద్యోగి అరెస్ట్

హైదరాబాద్,జూన్ 17 :హైదరాబాద్ నగరంలో డిఫెన్స్ మద్యం పట్టుబడింది. మల్కాజిగిరిలో 37 బాటిళ్లు, మేడ్చల్ లో 24 బాటిళ్ల మద్యంను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ ఆర్మీ పర్సన్ ను అరెస్ట్ చేశారు. ఎక్స్ ఆర్మీకి చెందినటువంటి ఇద్దరూ వ్యక్తులు రెండు చోట్ల మద్యం అమ్మకాలు జరుపుతున్నారు అనే సమాచారం మేరకు మల్కాజిగిరి ఏఈఎస్ ముకుంద రెడ్డి బృందం రెండుచోట్ల దాడి చేసి 37 డిఫెన్స్ మద్యం బాటిల్లను సీజ్ చేశారు. పట్టుబడినటువంటి మద్యం బాటిళ్లు కర్ణాటక చెందినవిగా గుర్తించారు. డిఫెన్స్ క్యాంటీన్ లో నెలవారీగా వచ్చే కోటాను కొంతమంది వద్ద బాటిల్లను కొనుగోలు చేసి ఎక్స్ సర్వీస్ మెన్ పురుషోత్తం యాప్రాల్ లో, ముప్పరపు సిద్దయ్య ఆర్మీ పర్సనల్ కౌకూర్ లో అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నట్లు ఏ ఎస్ బి ముకుంద రెడ్డి తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 75 వేలుగా ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిల్స్ పట్టుకున్న వారిలో ఏఈఎస్ ముకుంద రెడ్డితో పాటు సీఐ భరత భూషణ్ డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డిలు సిబ్బంది ఉన్నారు. మద్యం బాటిల్ పట్టుకున్నటువంటి సిబ్బందిని ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ అభినందించారు. మేడ్చల్ ఈఎస్ పరిధిలో హర్యానాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేటువంటి లేబర్ వారు తీసుకొచ్చుకునేటువంటి మద్యం బాటిల్లను మేడ్చల్ సిఐ నవనీత ఏఈ ఎస్ మాధవయ్య డిటిఎఫ్ నర్సిరెడ్డిలు సిబ్బంది కలిసి వాహనాలు, బస్సులు నిలిపే ప్రాంతాల్లో తనిఖీలు చేసి 24 మద్యం బాటిల్లను సీజ్ చేసినట్లు మేడ్చల్ ఎక్సైజ్ సిఐ నవనీత తెలిపారు. పట్టుకున్న మద్యం బాటిల్లో విలువ రూ. 48 వేలుగా ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిల్లను పట్టుకున్నటువంటి సిబ్బందిని సిఐని ఎక్సైజ్ సూపర్ రేటెండెంట్ ఎస్.కె ఫయాజుద్దీన్ అభినందించారు.

## తాటతీస్తానన్న పవన్ ఎక్కడున్నాడు

### కుప్పం ఘటనపై వైకాపా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాఖపట్టణం,జూన్ 17 : రాష్ట్రంలో మహిళలపై దారుణాలు జరుగుతుంటే తాట తీస్తా.. తోలు తీస్తానన్న పవన్ కల్యాణ్ ఏమయ్యారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్త ఓ మహిళను నడిరోడ్డుపై అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా రోడ్డుపై ఈడ్చుకెళ్లి.. చెట్టుకు తాళ్లతో కట్టేసి చిత్రహింసలకు గురి చేశాడు. ఆ ఘటనపై వరుదు కల్యాణి మీడియాతో మాట్లాడారు. మహిళలు, బాలికలపై వరుస అఘాయిత్యాలు జరుగుతున్నాయి. విశాఖలో టీడీడీపీ కార్యకర్త మహిళను వివస్త్ర చేసి దాడి చేసినా పట్టించుకోలేదు.సత్యసాయి జిల్లాలో బాలికపై లైంగికదాడికి పాల్పడింది టీడీపీ వాళ్లే. నిందితులు అధికార టీడీపీకి చెందిన వాళ్లే కావడంతో ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. రాష్ట్రంలో భయంకరమైన సంఘటనలు జరుగుతున్నాయి. మహిళలపై ఎవరైనా చేయివేస్తే తాట తీస్తానన్న పవన్ ఎక్కడున్నారు?మహిళల భద్రతను గాలికొదిలేశారు. హోంమంత్రి అనిత ఏం చేస్తున్నారు?. రెడ్‌బుక్ రాజ్యాంగానికి ఇచ్చిన ప్రాధాన్యత మహిళల భద్రతకు ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు.

## బాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం

### ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు

అమరావతి,జూన్ 17 : చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు. చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయం లో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## ఇండిగో విమానానికి బాంబ్ బెదరింపు

### అత్యసవరసరంగా నాగ్‌పూర్‌లో ల్యాండింగ్

ముంబై,,జూన్ 17 :విమానాల్లో సాంకేతిక సమస్యలు, బాంబు బెదిరింపులు ఇటీవలే కాలంలో ఆందోళన కలిగిస్తున్నాయి. గతవారం అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం అనంతరం ఇలాంటి ఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి. తాజాగా కేరళ రాష్ట్రం కొచ్చి నుంచి దేశ రాజధాని ఢిల్లీ వెళ్తున్న ఓ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన 6ఇ 2706 విమానం మస్కట్ నుంచి కొచ్చి మీదుగా ఢిల్లీ వెళ్తోంది. అయితే, విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని నాగ్‌పూర్‌ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు.



## బెట్టింగ్ అప్పులతో చనిపోయిన వ్యక్తికి పరామర్శలా?

### కూటమి ప్రభుత్వానికి సంబంధం ఏమిటి

### జగన్ తీరుపై ధూళిపాళ్ల మండిపాటు

అమరావతి,జూన్ 17 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పొన్నూరు ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వల్లే బెట్టింగ్‌లో పాల్గొని కోట్లాది రూపాయలు కోల్పోయిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుని చనిపోతే తమ ప్రభుత్వానికి సంబంధమేంటనీ ప్రశ్నించారు. మంగళవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మీడియాతో మాట్లాడారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన ఈ ఘటనకు ప్రభుత్వ వేధింపులు ఎలా కారణమవుతాయని నిలదీశారు. సత్తెనపల్లి పర్యటన దేనికోసమో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. నటనలో జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. జగన్ ప్రజల మీద ఇంకా దండయాత్ర చేస్తూనే ఉన్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. జగన్ తెరలేపిన రాజకీయ శవయాత్రకు తొలి ముద్దాయి ఆయనే అని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్, జగన్ అసత్యాలు ప్రేరేపించటం వల్లే నాగమల్లేశ్వరరావు కోట్లాది రూపాయలు బెట్టింగ్‌కు పాల్పడ్డారని చెప్పారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓట్లు వేయలేదనే అక్కసు, కోపం ప్రజలపై జగన్ వెళ్లగక్కుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఇకనైనా తన పద్ధతి మార్చుకోకుంటే తాము ఇంకా నష్టపోతామని వైసీపీ నేతలు గ్రహించాలని అన్నారు. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే కూటమి ప్రభుత్వం అసాంఘిక శక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని కోరారు. వైసీపీని ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా జగన్ తన అరాచకత్వం ఇంకా వీడటం లేదని మండిపడ్డారు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్. మహిళలు ఓట్లు వేయలేదని, ప్రజలు తనకు ప్రతిపక్ష హోదా కల్పించలేదనే అక్కసుతోనే జగన్ వ్యవహరిస్తున్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. నేరప్రవర్తన ఉన్నవారిని జగన్ ప్రోత్సహిస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. జగన్ తన హయాంలో ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని నడిపారని ఆరోపించారు. జగన్ తన తీరుని ప్రశ్నించినా, పోరాడినా, విభేదించినా అక్రమ కేసులు బనాయించటంతో పాటు ప్రాణాలు హరించేలా వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిన జగన్ కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటం దేనికి నిదర్శనమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఇరాన్‌తో సంబంధాలు..ఇజ్రాయిల్‌కు మద్దతా

### కేంద్రం తీరుపై మండిపడ్డ బివి రాఘవులు

విజయవాడ,జూన్ 17 : ఇరాన్‌తో మన దేశానికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయి.. కానీ, ఇజ్రాయిల్ కి భారత్ మద్దతు ఇస్తోందని, ఇదీ దారుణం అని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన వివిధ అంశాలపై స్పందించారు.. పెహల్గామ్ లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలకు వివరించడానికి వారం రోజులు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నాం.. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల స్థావరాలపై దాడిచేసి ధ్వసం చేసింది.. మరి, పాకిస్థాన్, ఇండియా మధ్య యుద్ధం ఆపింది నేనే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నాడు.. దీంతో, కేంద్రం ఏదో దాస్తుంది అనే అనుమానం కలుగుతుందన్నారు.. ఇజ్రాయిల్, ఇరాక్ మధ్య యుద్ధాన్ని కూడా ఆపుతామంటూ ట్రంప్ ప్రకటించారని గుర్తుచేశారు.. ఇక, గతంతో ఇందిరా గాంధీ ఎమ్జుగ్గ÷న్సీని గుర్తు చేసుకోవాలి.. నాటి పరిస్థితికంటే మరింత దారుణమైన పరిస్థితులు ఇప్పుడు వచ్చాయని విమర్శించారు బీవీ రాఘవులు.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్న ఆయన.. ఇరాన్.. ఇజ్రాయిల్‌పై దాడి చేసింది.. ఈ యుద్ధం తీవ్రమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దెబ్బతగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. యుద్ధం నుండి వెనక్కి తగ్గాలని ఇజ్రాయిల్ పై ఒత్తిడి తీసుకుని రావాలని సూచించారు.. ఇజ్రాయిల్ కి భారత్ మద్దతు ఇస్తోంది.. ఇదీ దారుణం అన్నారు.. ఇరాన్ తో మన దేశానికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తుచేశారు.. ఇజ్రాయిల్ దాడిని భారత్ ఖండించాలి.. ఇప్పటికే 10శాతం క్రూడాయిల్ ధరలు పెరిగాయి.. భారత్ ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. అయితే, అమెరికా చెప్పిన విధంగా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.. పార్లమెంట్ సమావేశాలు వేసి ఈ అంశాలపై చర్చించాలి.. పార్లమెంట్ ముందు ప్రకటన చేయడం అంటే అది ప్రభుత్వ ప్రకటనగా భావిస్తాం.. పార్లమెంట్ మీద ఇంకా నమ్మకం పోలేదన్నారు.

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

### పరామర్శించిన మాజీమంత్రి విడుదల రజనీ

గుంటూరు,జూన్ 17 : పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలో ఒకే రోజు ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.. తూబాడులో రైతు గోపాలరావు, నాదెండ్లలో రైతు ఆదినారాయణ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి విడదల రజిని.. పొగాకు మిర్చి సాగుతో నష్టాలతో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు.. పండిచిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలు పట్టించుకోవడం లేదన్ని ÷ర్ అయ్యారు.. మిర్చి రైతుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్.. గుంటూరు మిర్చియార్డుకు వెళ్లారు. పొగాకు రైతుల కష్టాలపై పొదిలి పర్యటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల కష్టాలను ఎప్పుడైనా ప్రభుత్వం పట్టించుకుందా..? అని నిలదీశారు.. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి విడదల రజిని డిమాండ్ చేశారు ..

## కన్నప్పలో బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు

### హైకోర్టులో రిట్ పిటిషన్‌పై విచారణ

### కేసును 27కు వాయిదా వేసిన హైకోర్టు

అమరావతి,జూన్ 17 : మంచు మోహన్ బాబు, మంచు విష్ణు నిర్మించి నటిస్తున్న కన్నప్ప సినిమాపై సనాతన ధర్మాన్ని, హిందూ దేవి దేవతలను, బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు మనోభావాలు దెబ్బతినే విధంగా చరిత్ర, పురాణాలు, వక్రీకరించి కన్నప్ప సినిమా నిర్మించారని బ్రాహ్మణ చైతన్య రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ఏపీ హైకోర్టులో రిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే వేసవి సెలవుల తరువాత హైకోర్టు మంగళవారం కన్నప్ప సినిమా కేసు ఏపీ హైకోర్టులో బెంచ్ మీదకి వచ్చింది. ఈ క్రమంలో సెంట్రల్ ఫిలిం బోర్డ్ ఆఫ్ సర్టిఫికేషన్ ముంబై తరపున అడ్వకేట్ హాజరు కావడం జరిగింది. వారి తరపున ఉన్న అడ్వకేట్ కన్నప్ప సినిమా సెన్సార్ కాకుండా గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఎన్ని అవరోధాలు అయినా సరే ఈనెల 27న సినిమా రిలీజ్ చేస్తామని తెలియజేసిన అంశంపై పత్రికల్లో వచ్చిన వార్తలను న్యాయస్థానం ముందు ఉంచారు. వెంటనే ఫిలిం సెన్సార్ బోర్డు పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమా సెన్సార్ స్క్రూట్ని కూడా కాకుండా, సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకుండా, హైకోర్టులో కౌంటర్ వేయకుండా సినిమా తేదీ ఎలా ప్రకటిస్తారని ప్రతివాది సెన్సార్ బోర్డ్ అడ్వకేట్ ను ప్రశ్నించారు. త్వరలో కౌంటర్ వేస్తామని సెన్సార్ బోర్డు పేర్కొంది. మిగిలిన ప్రతివాదులకు నోటీసులు అందినా ఎందుకు హాజరు కాలేదని, కౌంటర్ ఎందుకు వేయలేదని, కోర్టు, సెన్సార్ వారి అనుమతి లేకుండా సినిమా రిలీజ్ చేస్తే కోర్టు వారు చట్ట ప్రకారం ఏం చేయాలో అదే చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈనెల 27వ తేదీకి కన్నప్ప కేసును వాయిదా వేశారు. అదే రోజున ప్రపంచవ్యాప్తంగా కన్నప్ప సినిమా రిలీజ్ కానున్నట్టు ప్రకటించడం గమనార్హం.

## నేడు పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన

### పరిమిత సంఖ్యలో రావాలని పోలీసుల ఆంక్షలు

గుంటూరు,జూన్ 17 : నేడు పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నారు.. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పర్యటించేందకు వెళ్లనున్నారు. ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల చేరుకుంటారు.. అక్కడ ఆత్మహత్య చేసుకున్న రెంటపాళ్ల ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు.. అనంతరం మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.. అయితే, పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు.. పోలీసుల ఆంక్షలపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. సత్తెనపల్లిలో జగన్ పర్యటించి తీరుతారని స్పష్టం చేశారు వైసీపీ నేతలు.. దీంతో, వైఎస్ జగన్ పల్నాడు జిల్లా పర్యటనపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. మరోవైపు, రేపు జగన్ పర్యటనకు భారీగా వైసీపీ కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు.. కాగా, వైఎస్ జగన్ పర్యటనపై వైసీపీ నేతలు జిల్లా పోలీసుల్ని అనుమతి కోరారు.. అయితే, భారీగా జనం వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు .. వైసీపీ నేతలు అడిగిన విధంగా అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే రావాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. దీంతో మాజీ సీఎం వైఎస్ జగన్.. పల్నాడు జిల్లా పర్యటనపై ఉత్కంఠ కొనసాగుతోంది..

## కుప్పంలో ఓ మహిళ పట్ల అమానుషం

### బాకీ వసూలు కోసం చెట్టుకు కట్టేసి హింస

### ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

### వెంటనే చర్యలకు ఎస్పీకి ఆదేశం

అమరావతి,జూన్ 17 : అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. స్వయంగా సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలోనే ఈ ఘటన జరిగింది. దీనిపై వచ్చిన కథనాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సీఎం ఆదేశించారు. అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. మహిళను మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులు చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించారు. ఈ ఘటనపై మంగళవారం ఓ దినపత్రికలో రావడంతో ఈ విషయంపై జిల్లా ఎస్పీతో సీఎం మాట్లాడారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ తెలియజేశారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా పోలీసులు చూడాలన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని, వారి వివరాలను జిల్లా అధికారులకు అందజేయాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే బాధితులకు ఎందుకు అప్పులు అయ్యాయి అనే విషయాన్ని సేకరించి సీఎం పేషీకి పంపించాలని ఆదేశాలిచ్చారు. ఈ విషయంపై చిత్తూరు జిల్లా కలెక్టర్‌తోనూ సీఎం మాట్లాడి.. ఘటన వివరాలు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా.. కుప్పం మండలం నారాయణపురానికి చెందిన మునికన్నప్ప చెందిన తిమ్మరాయప్ప మూడేళ్ల క్రితం రూ.80 వేలు అప్పు తీసుకున్నాడు. అయితే అప్పు తీర్చలేక తిమ్మరాయప్ప తన భార్య, పిల్లలను గ్రామంలోనే వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో చేసేదేమీ లేక భార్య శిరీష కూలీ పనులు చేస్తూ పిల్లలను పోషించుకుంటూ అప్పులు తీరుస్తోంది. అయితే సకాలంలో అప్పు చెల్లించలేదని మహిళ పట్ల మునికన్నప్ప, అతని కుటుంబసభ్యులు దారుణంగా వ్యవహరించారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. విషయం తెలిసిన పోలీసులు మునికన్నప్ప, అతడి కుటుంబసభ్యులపై కేసు నమోదు చేశారు.



# విజయ్ సేతుపతి, పూరి సినిమా

## టీమ్‌లో చేరిన సంయుక్త

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటి సంయుక్త జాయిన్ అయినట్లు తెలుపుతూ టీమ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆమె నడకలో హుందాతనం.. కళ్లల్లో ఆగ్రహం.. అంటూ సంయుక్తకు స్వాగతం పలుకుతూ ఆమెతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమాలో సీనియర్ నటి టబు భాగమైన విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు మొన్నటివరకూ వార్తలు వచ్చాయి. తాజాగా 'భిక్షాందేహి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఆయన గత చిత్రాలు 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక సంయుక్త వరుస ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శీను దర్శకత్వంలో రానున్న 'అఖండ 2'లోనూ ఆమె భాగమయ్యారు. ఇటీవలే చిత్రబృందం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. ఇందులోనూ ఆమెది నటనకు ప్రాధాన్యమున్న పాత్రని తెలుస్తోంది.






# కుబేరతో అలరించనున్న ధనుష్..రష్మిక

ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు నటుడు ధనుష్. సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి హాలీవుడ్ హీరోల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'కుబేర' జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మ్యాష్‌అప్ వీడియోను ప్రదర్శించారు. అది చూసిన అభిమానులు గూస్‌బంప్స్ వచ్చేలా ఉందంటూ అభిప్రాయపడుతున్నారు. తాను హాలీవుడ్ సినిమాలో నటిస్తానని చెబితే ప్రజలు నవ్వేవారని ధనుష్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇకపోతే ఇదే సినిమాలో రష్మిక నటించారు. నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు రష్మిక. 'కుబేర'తో జూన్ 20 నుంచి సందడి చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మ్యాష్‌అప్ వీడియో ప్రస్తుతం అందరినీ ఆకట్టు కుంటోంది. ఇందులో ఆమెపై ఇండస్ట్రీలో అగ్ర హీరోలు ప్రశంసలు కురిపించడం చూపించారు.. అలాగే తాను కెరీర్ ప్రారంభంలో ఓ ఆడిషన్ ఇస్తే రిజెక్ట్ చేశారంటూ రష్మిక ఓ ఇంటర్వ్యూలో పంచుకున్న వీడియోను ప్లే చేశారు.




## ఢీ సీక్వెల్‌కు నేను రేఢీ అంటున్న మంచు విష్ణు

తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు. 'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్నిస్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను' అని మంచు విష్ణు తెలిపారు.శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్స్‌లో ఒకటిగా నిలిచింది. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు. ప్రస్తుతం తాను 'కన్నప్ప' ప్రచారంలో బిజీగా ఉన్నట్లు చెప్పిన విష్ణు.. వేరే సినిమాలు ప్లాన్ చేయడం లేదని వెల్లడించారు. అయితే, 1947 నేపథ్యంలో సాగే పీరియాడిక్ సినిమా చేయాలని తనకు ఎప్పటినుంచో ఆలోచన ఉందన్నారు. ఆ ఆలోచనను నిజం చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. గతేడాది విడుదలై హిట్‌ను సొంతం చేసుకున్న ఫహద్ ఫాజిల్ 'ఆవేశం' సినిమా తెలుగు రీమేక్ చేయాలని అనుకున్నట్లు మంచు విష్ణు చెప్పారు. అయితే, అప్పటికే ఆ సినిమా రైట్స్ మరొకరు సొంతం చేసుకున్నారని అన్నారు.

# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.






# రెట్రో సీరిస్ వర్షన్ విడుదలకు యోచన

తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన సూపర్ హిట్ చిత్రం రెట్రో. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తెలుగులో మిశ్రమ స్పందనలను అందుకోగా.. తమిళంలో మాత్రం సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు. నాలుగు నెలల్లో 'రెట్రో' సిరీస్ వెర్షన్ విడుదల చేయాలని తాను ఆలోచిస్తున్నట్లు సుబ్బరాజు ప్రకటించారు. ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌లో కేవలం తొలగించిన సన్నివేశాలు మాత్రమే కాకుండా, అనేక భావోద్వేగపూరిత సన్నివేశాలు మరింత వివరంగా ఉండేలా ప్లాన్ వేస్తున్నానని ఆయన తెలిపారు. అయితే, ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ సుముఖంగా లేదని, అందుకే వారితో చర్చలు జరుపుతున్నానని సుబ్బరాజు పేర్కొన్నారు. 'రెట్రో'ను కొన్ని ఎపిసోడ్‌లుగా తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని, ఒక్కో ఎపిసోడ్ సుమారు 40 నిమిషాలు ఉండేలా చూస్తున్నానని చెప్పారు. హాస్యం, ప్రేమ, యాక్షన్ వంటి అంశాలను ఒక్కో ఎపిసోడ్‌లో హైలైట్ చేయాలనేది తన ఆలోచన అని సుబ్బరాజు వెల్లడించారు.




# కర్నాటకలో థగ్ లైఫ్ విడుదలకు లైన్ క్లీయర్

## అడ్డుకోవడం సరికాదంటూ సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,జూన్17 : 'థగ్ లైఫ్' చిత్ర బృందానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కమల్‌హాసన్ నటించిన ఈ సినిమా కర్ణాటకలోనూ విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వల్ల ఆ సినిమాను నిలిపివేయాలంటూ బెదిరించిన సంఘాలను సుప్రీం హెచ్చరించింది. అలాంటి బెదిరింపులు చట్టబద్ధం కాదన్న అత్యున్నత న్యాయస్థానం.. థియేటర్‌లలో ఏది ప్రదర్శించాలో నిర్ణయించే అధికారం ఆ సంఘాలకు లేదని స్పష్టంచేసింది. ఎవరైనా ఒక ప్రకటన చేసినప్పుడు దాన్ని మరో కామెంట్‌తో ప్రతిఘటించే స్వేచ్ఛ ఉంది కానీ.. థియేటర్‌లు తగలబెడతామని బెదిరించే అధికారం ఎవరికీ ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యనించింది. కర్ణాటక ప్రజలు కమల్‌హాసన్‌తో విభేదించే స్వేచ్ఛను కలిగిఉన్నారని.. అదే సమయంలో ప్రాథమిక హక్కులను కూడా కాపాడాలని కోర్టు పేర్కొంది. ఒక సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత దాన్ని విడుదల చేయాల్సిందేనని సుప్రీం ఆదేశించింది. దాన్ని చూడాలా, వద్దా అనే అధికారం పూర్తిగా ప్రజలకు ఉంటుందని.. బెదిరింపుల ఆధారంగా సినిమాను ఆపకూడదని స్పష్టంచేసింది.చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు నుంచి తనకు బదిలీ చేసుకున్న సుప్రీంకోర్టు.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందనను తెలియ జేయాలని ఆదేశించింది. ఈ విషయంలో నటుడు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com